RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :233 మంగళవారం , డిసెంబర్ 23, 2025, పేజీలు -20 వెల :5/-



## కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫుట్ బాల్ ఆడుకోవడం సిఎం రేవంత్‌కు బాగా తెలుసని, కెటిఆర్‌ను ఎలా ఫుట్ బాల్ ఆడుకోవాలో అలా ఆడుకుంటాడని కెటిఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటామన్న కెటిఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఘాటుగా స్పందించారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ..ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. -మిగతా2లో

## కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ -మిగతా2లో

## బంగ్లాదేశ్‌లో ఆందోళనలు..

**మరో విద్యార్థి నాయకుడిపై కాల్పులు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం జరగడం కలకలం రేపుతోంది. బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ సీనియర్ నేత మోతాలెబ్ సికదార్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు.సోమవారం ఉదయం ఖులానా పట్టణంలోని సికదార్ నివాసం వద్దే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సికదార్ తల్లోకి తూటా దూసుకెళ్లడంతో -మిగతా2లో

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

**ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష**

**పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి



పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. -మిగతా2లో

## రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?

**నీటి హక్కులపై దోబూచిలాడిందే కెసిఆర్**

**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్‌తో లాభం లేదని తెలుసుకున్నాడని ఎద్దేవా చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. -మిగతా2లో

## తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

**ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే**
**నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి -2లో




## గుండెపోటు కాదు...భార్య హత్య

**భర్తను హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరణ**

**పోస్ట్ మార్టమ్ రిపోర్ట్‌తో బయటపడ్డ వ్యవహారం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి బృందావన్ కాలనీలోని ఓ ప్లే స్కూల్‌లో డిసెంబర్ 12న అశోక్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తన భర్త గుండెపోటుతో మరణించాడని భార్య చెప్పడంతో అంతా అదే నిజమని అనుకున్నారు. అయితే పోస్టుమార్టంలో రిపోర్టులో హత్య చేసినట్లు తెలిసింది. దీంతో మృతుడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం మేరకు.. అశోక్, పూర్ణిమ దంపతులకు 11 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. సంతోషంగా -మిగతా2లో

## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ




**ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ -మిగతా2లో

## ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు

**రష్యా అధికారుల ధృవీకరణ**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. -మిగతా2లో

## రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

**ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన -మిగతా2లో



## జనవరి 2 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జనవరి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా ఈ సమావేశాల్లో MPTC, ZPTC ఎన్నికల్లో రిజర్వేషన్లు,గ్రాజూ ఎన్నికలు, మున్సిపల్-కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్లు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో -మిగతా2లో



## కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

**-మొదటిపేజీ తరువాయి:** కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్న÷ర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## బంగ్లాదేశ్‌లో ఆందోళనలు..

**-మొదటిపేజీ తరువాయి:** అతడి మద్దతుదారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు నేషనల్ సిటిజన్ పార్టీ సిద్ధమవుతోన్న వేళ.. ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు

**-మొదటిపేజీ తరువాయి:** నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.

## రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

**-మొదటిపేజీ తరువాయి:** డెస్క్‌లు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం. వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

## జనవరి 2 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీ రాజ్ చట్టాల సవరణలకు శాసనసభ ఆమోదం కూడా తెలిపింది.అయితే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు లేకుండా వీూజ,గ్రూజ ఎన్నికలు జరపకూడదని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రైవేట్ బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు వంటి చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. మరి జనవరి 2 నుంచి జరిగే శీతాకాల సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఉపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**-మొదటిపేజీ తరువాయి:** ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?

**-మొదటిపేజీ తరువాయి:** సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలపై అబద్దాలు ఆపాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నుండి కృష్ణా జలాల పంపకాల వరకు బీఆర్ఎస్ నేతలు అనుసరించిన విధానాలు తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని, అటువంటి ఘోర తప్పిదాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రూ. 1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనతేనని, ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని కాగ్ కూడా పేర్కొందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించుకుంది కేవలం 70 నుండి 80 టీఎంసీల నీరు మాత్రమేనని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చారని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మంత్రి విమర్శించారు. 2020లో కృష్ణా బోర్డు సమావేశంలో తెలంగాణకు 33 శాతం నీరు సరిపోతుందని బీఆర్ఎస్ నేతలు రాసివ్వడం వల్లే ఇవాళ ట్రిబ్యునల్ ముందు ఏపీ బలమైన వాదన వినిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కేంద్రానికి, ట్రిబ్యునల్‌కు స్పష్టంగా తెలియజేశామని ఆయన వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కూడా ఏపీతో కుమ్మక్కై, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించుకుని తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి నిలదీశారు. కనీసం కాలువల తవ్వకం కూడా చేపట్టకుండా, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. కక్షతోనే బ్రాహ్మణ వె÷-లలెంల ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఎస్సెల్బీసీ, డిండి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందనిఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, బీఆర్ఎస్ నేతలు చేసిన అప్పులకు నెలకు రూ. 16 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అక్రమంగా సంపాదించిన సొమ్మును జేబుల్లో నింపుకున్నారని మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

**-మొదటిపేజీ తరువాయి:** గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్లలె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

## గుండెపోటు కాదు...భార్య హత్య

**-మొదటిపేజీ తరువాయి:** సంతోషంగా సాగుతున్న వీరి కుటుంబంలో భార్య కారణంగా సమస్యలు వచ్చిపడ్డాయి. పూర్ణిమ ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న మహేష్ అనే యువకుడితో పూర్ణిమకు ఏర్పడిన పరిచయం.. చివరకు వివాహేతర సంబంధానికి దారి తీసింది. భర్త లేని సమయంలో పూర్ణిమ, మహేష్ కలుసుకునేవారు. అయితే ఇటీవల ఓ రోజు వారి వివాహేతర సంబంధం భర్తకు తెలిసింది. పద్ధతి మార్చుకోవాలంటూ భార్యను పలుమార్లు హెచ్చరించాడు. అయినా పూర్ణిమ తన పద్ధతి మార్చుకోలేదు. ÷రిళిజూ భర్త మందలిస్తుండడంతో చివరకు పూర్ణిమ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ప్రియుడితో కలిసి తన భర్త హత్యకు ప్లాన్ చేసింది. చివరకు ఇద్దరూ కలిసి హత్యకు కుట్ర పన్నారు. ఇద్దరూ కలిసి భర్త మెడకు 3 చున్నీలు బిగించి హత్య చేశారు. తర్వాత మృతదేహాన్ని బెడ్ రూమ్‌లో పడుకోబెట్టారు. తన భర్తకు గుండెపోటు వచ్చి పడిపోయాడని, అశోక్ సోదరికి ఫోన్ చేసి చెప్పింది. సోదరి వచ్చి చూసే సరికి అశోక్.. బెడ్ పై అచేతనంగా పడి ఉన్నాడు. అయితే శరీరంపై దెబ్బలు ఉండటంతో అశోక్ సోదరి ప్రశ్నించింది. బాత్ రూమ్‌లో కింద పడ్డాడు అని పూర్ణిమ కప్పిపుచ్చింది. తర్వాత అశోక్ మృతదేహానికి పోస్ట్ మార్టం జరగకుండా.. పూర్ణిమ అడ్డుకునే ప్రయత్నం చేసింది. మహేష్ కూడా ఆస్పత్రి వద్దకు వచ్చి.. పోస్ట్ మార్టం వద్దు అని అశోక్ కుటుంబ సభ్యులకు చెప్పే ప్రయత్నం చేశాడు. అయితే పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వైద్యులు హత్యగా తేల్చారు. పోలీసులు పూర్ణిమను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దశదిన కర్మ జరిగే వరకు పది రోజుల పాటు పూర్ణిమ ఎలాంటి అనుమానం రాకుండా నటించింది. అయితే ఈ 10 రోజుల్లో మహేష్‌తో అనేక సార్లు చాట్ చేసింది. అలాగే మూడు రోజుల క్రితం మహేష్‌తో కలిసి షాపింగ్‌కి కూడా వెళ్లినట్లు విచారణలో తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

**-మొదటిపేజీ తరువాయి:** జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# కుమారుడి ప్రమాణస్వీకారం రోజే!..తండ్రి అకాల మరణం!

**-బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిది**

**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 22

చండూర్ మండలం తుమ్మలపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బోయపల్లి సురేందర్ గారి అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయ సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి బోయ పల్లి సురేందర్ మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,బోయ సురేందర్ గారు మరణించారన్న వార్త తెలియగానే చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్ ను, ఇటీవల పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన బోయపల్లి సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... అకాల మరణానికి చింతిస్తూ మాజీ సర్పంచ్ గా పనిచేసిన బోయపల్లి సురేందర్, కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.. తన ప్రగాఢ



సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా సపోర్టుగా ఉంటానన్నారు ఎమ్మెల్యే పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు

**-ఓడిపోయిన అభ్యర్థులు అధైర్య పడకుండా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకురండి**

**-ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికలు అయిపోయాక సోదర భావంతో కలిసిమెలిసి ఉండే వాతావరణం గ్రామాల్లో ఉండాలి**

**-119 నియోజకవర్గాల్లో అత్యంత క్రైమ్ రేట్ తక్కువ ఉన్న నియోజకవర్గం మునుగోడు**

**-పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం**

**-సర్పంచులు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 22

మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు చీకటిమామిడి కొంపెల్లి గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని ఎన్నికలు అయిపోయాక అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్న ఎవరు ఏ నాయకుని వెంట ఉన్నా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే ధ్యేయంగా పనిచేయాలని



సూచించారు... గ్రామంలో పార్టీలకతీతంగా నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమాలు అందించడంలో సర్పంచులు ముందుండాలన్నారు. మన పార్టీ కాదు అవతల పార్టీ అని ఏ ఒక్కరు కూడా అర్హులైన నిరుపేదలను విస్మరించవద్దని కోరారు. గ్రామాల అభివృద్ధి లో ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్రైమ్ రేట్ అత్యంత తక్కువగా ఉన్న నియోజకవర్గ మన మునుగోడు నియోజకవర్గం అని, ఎన్నికల అప్పుడే పార్టీలు రాజకీయాలని ఎన్నికల తర్వాత అందరూ సోదర భావంతో కలిసిమెలిసి పనిచేసుకోవాల్సిందేనని అటువంటి సోదర భావ వాతావరణాన్ని గ్రామాలలో నెలకొల్పేలా సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ప్రయత్నించాలన్నారు... ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయామని ఇంట్లో కూర్చోకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి పని ప్రభుత్వమే



చేయాలంటే ఆలస్యం అవుతుందని, గ్రామాలలో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామాభివృద్ధి కోసం సమయం, నిధులు కేటాయించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలలో పేదరికం నిర్మూలించవచ్చని పిలుపునిచ్చారు. తమ సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేములశీ ఆడపడుచును కొంపెల్లి గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామం తరపున వెధిర బ్రదర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయని సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు సమస్యల పరిష్కారం కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే గారితో పాటు నల్గొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్నకైలాష్ నేత, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండలాల గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో అందుల పాఠశాల నిర్మించాలీ

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బెక్కం జనార్ధన్**

జగిత్యాల జిల్లా :తెలంగాణ పత్రిక ప్రతినిధి 22-డిసెంబర్

అంధ విద్యార్థులకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రత్యేక హాస్టల్ మరియు పాఠశాల ఏర్పాటు చేయుట గురించి వినతిపత్రం జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వేధింపులు భరించలేక విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతూ ఆత్మహత్యకు పాల్పడుతున్నారు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ విద్యార్థులను కాపాడావలసిందిగా తమరిని వేడుకొనుచున్నాము . జగిత్యాల జిల్లా పరిధిలో సుమారు 150 నుండి 200 మంది అంధ విద్యార్థులు ఉన్నారు వారు కరీంనగర్ నిజామాబాద్ హైదరాబాద్ లాంటి నగరాల్లో చదవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అసలే అంధ విద్యార్థులకు దూర ప్రయాణం వలన వారి తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారింది అభివృద్ధి చెందుతున్న కొత్త జిల్లాగా జగిత్యాలకు అన్ని విధాల వనరులు ఉన్నప్పటికీ అంధ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేక పాఠశాల భవనం కేటాయించి హాస్టల్ వసతి కల్పించవలసిందిగా తమరికి మెమోరండం పత్రం ఇస్తున్నాం. దయచేసి



అందరూ విద్యార్థులను ఆదుకోండి వారి జీవితంలో వెలుగులు నింపగలరని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ విజ్ఞప్తి చేశారు

# ఏక్వాయిపల్లి సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ మల్లురవి

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



పాలకూర్ల కరుణాకర్ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడాలని గ్రామంలో ఏ సమస్య అయిన పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలకుల రవికాంత్ గౌడ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తనయుడు సర్పంచిగా ఏలిన గ్రామపంచాయతీకి... నేడు తన మాతృమూర్తి సర్పంచిగా

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:-డిసెంబర్22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మేజర్ కొత్తగూడ గ్రామ పంచాయతీకి, 2018 లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మల్లెల రణధీర్ సర్పంచ్ గా గెలుపొంది, ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. యువతకు ఆదర్శంగా నిలిచాడు. నేడు జరిగిన





గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొత్తగూడ మహిళా రిజర్వేషన్ కావడంతో, రణధీర్ తల్లి ని సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచింది. మూడో విడుదల జరిగిన ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్లెల భాగ్యమ్మ గెలుపొందింది. దీంతో రేపటినుండి గ్రామ పంచాయతీ సర్పంచిగా భాగ్యమ్మ కొలువుదీరనుంది. తనయుడు తరువాత తల్లి సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టే అరుదైన ఘటన, తెలంగాణ రాష్ట్రంలో మల్లెల రణధీర్ కుటుంబానికే దక్కిందని, రాజకీయ విశ్లేషకులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, కొత్తగూడ మండల ప్రజలు, కొనియాడుతున్నారు.

# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 22

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు,అర్జీలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు, సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 34 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# డిప్యూటీ ఎమ్మార్వో లేక ఎమ్మార్వోపై అధిక పని భారం

ఇల్లంతకుంట డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో గత మూడు నెలలుగా డిప్యూటీ ఎమ్మార్వో పోస్టింగ్ ఖాళీగా ఉండటంతో ఎమ్మార్వోపై పని భారం తీవ్రంగా పెరిగింది. గతంలో డిప్యూటీ ఎమ్మార్వోగా పనిచేసిన సత్యనారాయణ పదవీకాలం పూర్తవ్వడంతో ఆ పోస్టింగ్ ఖాళీ అయింది. అయితే ఆ స్థానాన్ని భర్తీ చేయడంలో ప్రభుత్వం మూడు నెలలుగా జాప్యం చేస్తూ పోస్టింగ్ను పెండింగ్లో ఉంచినట్లు తెలుస్తోంది. డిప్యూటీ ఎమ్మార్వో లేకపోవడంతో భూమి సంబంధిత దరఖాస్తులు, ధృవీకరణ పత్రాలు, ప్రజావినతులు, పరిపాలనా పనులన్నీ ఎమ్మార్వో ఒక్కడే నిర్వహించాల్సి వస్తోంది. దీనివల్ల కార్యాలయ పనులు ఆలస్యమవుతూ, ప్రజలు పదేపదే కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది.తక్షణమే డిప్యూటీ ఎమ్మార్వోను నియమించి ఎమ్మార్వోపై ఉన్న అధిక పని భారాన్ని తగ్గించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# హులెగ్గెర నూతన సర్పంచ్ గ ప్రమాణ స్వీకారం చేసిన గొల్ల నర్సింలు

తెలంగాణ దిన పత్రిక రైకోడ్ మండల్: డిసెంబర్22-



ఎలక్షన్ లో గెలిచి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఈరోజు హులెగేరా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల అందరి ముందు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. గెలిచిన సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు గ్రామస్తులందరూ సన్మానించడం జరిగింది. గెలిచిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామాన్ని అభివృద్ధిలో బాటలో నడిపిస్తానని అందరి ముందు చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# తర్నికల్ సర్పంచ్ గా వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం.

**-సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానం..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో సర్పంచ్ గా చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి గతంలో ఎంపిటిసిగా పని చేశారు. వరలక్ష్మి భర్త చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి గతంలో సర్పంచ్,ఎంపిటిసి, సింగిల్ విండో డైరెక్టర్ గా గెలుపొందారు, గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యంగా తర్నికల్ గ్రామంలో మురికి కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది, వీధి దీపాలు లేక గ్రామ కార్యదర్శి పాలనలో నిధులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారు, ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బాలయేసు లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు





దేవరుప్పుల, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సోమవారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ వేడుకలకు ఫాదర్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యేసు ప్రభువు యొక్క జన్మ వృత్తాంతం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. ఫాదర్ కిరణ్ తో పాటు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పరిసర ప్రాంత ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నృత్య విన్యాసాలు యేసు ప్రభువు జన్మ వృత్తాంతాన్ని నాటకం ద్వారా కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మదన్ మోహన్, మహేష్, అనిత, మాధవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ం

# నూతనంగా ఎన్నుకోబడిన ఇటికేపల్లి గ్రామ సర్పంచ్ తమ్మలి రాజు

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: డిసెంబర్. 22

నూతనంగా ఎలక్షన్ లో గెలుపొందిన ఇటికేపల్లి గ్రామ సర్పంచ్ రాజునూ అభినందనలు తెలిపిన ఆయన స్నేహితులు ఎండీ. మౌలానా, పరమేష్ ముదిరాజ్, సర్పంచ్ గా గెలిచిన రాజుకు శు భాకాంక్షలు తెలపడం జరిగింది.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

-తెలంగాణ, ఏపీ స్టేట్ లెవెల్ షోటా ఖాన్ కరాటే అండ్ కుంపు
-ఛాంపియన్షిప్- 2025 పాల్వంచ లో జరిగిన పోటీలలో గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.
-అభినందించిన గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్




నర్సంపేట డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

విద్యార్థులకు చదువుతోపాటు ఆత్మస్థైర్యం కూడా అవసరమని, అది కరాటే పోటీల ద్వారా సాధ్యమవుతుందని గీతాంజలి విద్యార్థులు నిరూపించడం జరిగింది. ఆత్మస్థైర్యంతో ఎలాంటి ఆపదలనైన ఎదుర్కొనే శక్తి వస్తుందని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలియజేయడం జరిగింది.విద్యార్థులకు చదువు సెల్ఫ్ డిఫెన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు కరాటే పోటీల యందు శిక్షణను ఇప్పిస్తున్న కోచ్ వెంకన్న సార్ ను విద్యార్థులను గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గీతాంజలి డీజీ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలలో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు.

# విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

-నిర్వహించిన సమాజ సేవకులు పులి రాజశేఖర్

పరకాల సంగెం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక



సంగెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగెం లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల 9 మరియు 10 తరగతి విద్యార్థులకు ,వినియోగదారుల హక్కులు , చట్టాలు , బాధ్యతలు-- పరిష్కార మార్గాలు " అనే అంశం పై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి దాదాపు 50 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని సమాజ సేవకులు పులి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచర్ గా తాటిపాముల రమేశ్ వ్యవహరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 24 వ తారీఖున కలెక్టర్ చే బహుమతులను అందజేయడం జరుగుతుంది. అని సమాజ సేవకులు పులి రాజశేఖర్ తెలిపారు

# శ్రీ అక్షర పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

ముధోల్:22డిసెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో సో మవారం జాతీయ గణిత దినో త్సవం వేడుకలలో విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా వి ద్యార్థులు తయారుచేసిన వివి ధ రకాల మ్యాథ్స్ వర్కింగ్ మో డల్స్, గణిత శాస్త్రం పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. పా ఠశాలలో ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూ లమాలవేసి నివాళులర్పించా రు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన గణిత శాస్త్రం యొక్క మోడల్ ను పాఠశాలలోని విద్యార్థులు తిలకించారు. దీంతో పాఠశాల డైరెక్టర్ జరికోట్ సుభాష్ మా ట్లాడుతూ శ్రీనివాస రామానుజ న్ గారి స్ఫూర్తిని గుర్తు చేసు కుంటూ విద్యార్థులు గణితం పై మక్కువను పెంచుకోవాలని సూచించారు. రామానుజన్ గణితాన్ని సులువుగా చేసే అ నేక పద్ధతులను తెలియజేయ డం పట్ల గణితాన్ని ఇష్టంగా చే యడంలో విద్యార్థులు ముం దుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయి కుమార్, ఇంచార్జీ మధు షిండే, ఉపాధ్యాయులు మహేందర్,సంతోష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ, పి,పి,ఎస్ నెహ్రూనగర్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మాట్లాడుతూ గణిత దినోత్సవ ప్రాధాన్యతను, గణితానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించడం జరిగింది.అలాగే విద్యార్థులు తయారు చేసిన మాథ్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది. తరువాత విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని,లావణ్య, వేదప్రకాష్, కరుణ, చందన మరియు ప్రవళిక పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో పటాన్చెరు డిఎస్పీ కార్యాలయం

-12 కోట్ల రూపాయలతో కార్యాలయం నిర్మాణం..
-భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక




నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణంలో ఆధునిక వసతులతో.. అత్యధిక సౌకర్యాలతో సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో 44010 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో..విశాలమైన గదులతో 44 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెల్లార్, జి ప్లస్ టు అంతస్తులతో కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో డీఎస్పీ కార్యాలయం భవనాన్ని పూర్తిగా తొలగిస్తున్న నేపథ్యంలో నూతన కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో పాత పోలీసు స్టేషన్ భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పాండు, నరసింహ రెడ్డి, శ్యామ్ రావు, అంతి రెడ్డి. నర్రా బిక్షపతి, బండి శంకర్, రామచందర్, పృథ్వీరాజ్, వెంకటేష్, కంకర శీనయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే జిఎంఆర్

-సాకి, తిమ్మక్క చెరువుల్లో 3.50 లక్షల చేప పిల్లల విడుదల

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక




పటాన్చెరు నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తెలిపారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువుల్లో మూడు లక్షల 50 వేల చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పృథ్వీరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

-శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు..
-నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష..

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక




మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని.. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని. ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవ ుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.. ఈ అంశంపై పలు సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. వర్షపు నీటిని తరలించేందుకు సర్వీస్ రోడ్డు పై నిర్మిస్తున్న కాలువల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం మూలంగా ప్రారంభానికి ముందే కూలిపోతున్నాయని తెలిపారు. విస్తరణ పనుల్లో వేగం పెంచకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తలితే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో తిరిగి సమావేశమై పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, విద్యుత్ శాఖ డిఈ భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే65 అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






-NH-65 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి,డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

జిల్లా పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి65 విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా , రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్, విద్యుత్ తదితర అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా NH-65 పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ చీఎ-65 అభివృద్ధి పనులు జిల్లాకు అత్యంత కీలకమని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల అమలులో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అధికారులు ఈ చేపట్టిన పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ లో ఉన్న పనులు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించగా, ఆయా అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, నేషనల్ హైవే అథారిటీ ఎస్ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్‌డీఓ రాజేందర్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల అధికారులు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**-అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్22 తెలంగాణ పత్రిక

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08, గృహ నిర్మాణ శాఖకు 04, పెన్షన్ 06, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ గా పదవీ ప్రమాణ స్వీకారం - రామిడి శైలజ

**-పదవులు శాశ్వతం కాదు,**
**-మనం చేసే పనులే శాశ్వతం.**

ఎలిగేడు, డిసెంబర్22, (తెలంగాణ పత్రిక)




ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో నూతనంగా సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన రామిడి శైలజ రెడ్డి తన పాలకవర్గంతో గ్రామపంచాయతీ ఆవరణంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామ కార్యదర్శి శిరీష శాలువాతో సన్మానించడం జరిగింది. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి ఈ ఎన్నికల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులతో నూతనంగా ఎన్నికైన వారందరూ సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి తమ విధులను స్వీకరించినారు. గ్రామాలలో ఇప్పటివరకు గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల పరిపాలనలో ఉన్నాయి, పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గం కొలువుదీరడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కాలం ముగిసినది. ఇప్పటినుండి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐదు సంవత్సరాలు కాలం పాటు పదవిలో కొనసాగుతారు. సుదీర్ఘకాలం తర్వాత పంచాయతీ సర్పంచులు అధికారాన్ని చేపట్టనున్నారు. గ్రామపంచాయతీలో రెండు సంవత్సర కాలం పాటు నిధులు లేక ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. పదవి స్వీకారం చేపట్టగానే స్వాగతం పలకనున్నాయి వీరి రాకతోనైనా పంచాయతీలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయా అలాగే కొనసాగుతాయా అనేది సర్పంచుల పనితీరుతో తేలనున్నది. ముఖ్యంగా త్రాగునీరు సౌకర్యం, మురికినీటి కాలువల నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధం, పంచాయతీలో నెలకొన్న మరికొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనేది వేచి చూడాల్సిందే. ఇది ఏమైనాప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు సరైన నిధులు కేటాయిస్తే తప్ప తిష్ట వేసిన సమస్యలు పరిష్కారం కావు అనేది సుస్పష్టం. మొత్తానికి సర్పంచుల రాకతో కొంత మేలు జరిగే అవకాశం కనిపిస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గ సభ్యుడు ఒకటో వార్డు పూరెల్ల మల్లేశం, రెండవ వాడు మారం రాయమల్లు, మూడో వార్డు పద్మ, నాలుగో వార్డ్ ముత్యం రంజిత్, ఐదవ వాడు ఆషాడం సదయ్య, ఆర్ ఓ వాడు ఉప్పుల నవీన్, ఏడో వాడు కోట మమత, ఎనిమిదో వార్డు గోలే సుజాత, 9వ వార్డు చెవుల శ్రీనివాస్, పదవ వార్డు జల్లి రమాదేవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు

దేవరుప్పుల, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):




మండల కేంద్రంతో పాటు మండలంలోని 31 గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత కార్యాలయంలోని తమకుర్చీలలో ఆసీను లయ్యారు. దేవరుప్పులలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన పెద్ది కృష్ణమూర్తి దేవరుప్పుల చౌరస్తా నుంచి భారీ ర్యాలీతో గ్రామపంచాయతీ వద్దకు తరలి వెళ్లారు. బొడ్రాయికి మొక్కులు చెల్లించి ఆ తర్వాత ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తన కుర్చీలో ఆసీనుడై సర్పంచ్ గా రిజిస్టర్లో మొదటి సంతకం చేశారు. సీతారాంపురం గ్రామంలో బస్వ ఎలేంద్ర పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేశారు ఆ తర్వాత గ్రామపంచాయతీ కార్యాలయంలో తనకుర్చీపై కొలువు తీరారు. అదేవిధంగా కామారెడ్డి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి చింత రవి గ్రామ సర్పంచిగా తన పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేసి కొలువుదీరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్రామిరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు బసవ మల్లేశం, నాయకులు కూతాటి నరసింహులు సర్పంచ్ చింత రవి, ఉప సర్పంచ్ పులి పంపుల భాస్కర్ లకు శాలువా కప్పి సన్మానించారు.

# మాక్ డ్రిల్ ను విజయవంతం చేయండి-వైద్యసిబ్బందికి డిఎం&హెచ్ ఓ ఆదేశాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)




జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఐఏఎస్ ఆదేశాల మేరకు సోమవారం రాంలీల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వైద్యశిభిరం విజయవంతం చేయాల్సిందిగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు కోరారు. ఈ సందర్భంగా వరదలు ప్రకృతి విపత్తులు ఎదురైనప్పుడు పునరావాసకేంద్రాలకు తరలించిన వారికి సత్వరంగా అందించాల్సిన వైద్యసహాయశీ పైన డెమో నిర్వహించారు. డిప్యూటీ డి ఎం& హెచ్ఓ డాక్టర్ వేణుమాదవ్ ఆధ్వర్యంలో యుపిహెచ్ సి వేంకటేశ్వరానగర్, శ్రీనివాసనగర్ సిబ్బందితో పాటు ఎం వి పాలెం సిబ్బందితో మూడు వైద్య శిబిరాలు ఏర్పాటుచేశారు. వాటి ద్వారా బాధితులకు రోగులకు అనేక రకాల చికిత్సలు చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన డి ఎం&హెచ్ఓ రామారావు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుమాదవ్, వైద్యాధికారులు ఇతర సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమాన్ని మక్కికి, మక్కి నిర్వహించి మన్ననలు పొందాలని సూచించారు. 104 వాహనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మూడు బాధితులకు అన్నిరకాల సపర్యలు నిర్వహించాలని అన్నారు. డిప్యూటీ డిఎం& హెచ్ఓ డాక్టర్ వేణుమాదవ్ శిబిరం మొదలైన సమయం నుండి ముగిసేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ శిబిరంలో వెంకటేశ్వరానగర్ వాధ్యాధికారి డాక్టర్ దేవిశ్రీ, ఎం వెంకటాయ్యపాలెం వైద్యాధికారి డాక్టర్ మహీధర్ రెడ్డి, శ్రీనివాసనగర్ వైద్యాధికారి సమీరా, బస్తిదావాఖాన వైద్యధికారి అమీనా నాజ్, సూపర్ వైజర్లు వెంకటరెడ్డి, భద్రు, సాయికృష్ణ, జడ్ ఎస్ జయపాల్, సి హెచ్ రజినీ, భారతి, మాణిక్యం, శిరీష, శారదా, సంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం గ్రామానికి హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అండదండలు

దేవరుప్పుల, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):



సీతారాంపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించి ప్రమాణ స్వీకారం చేస్తున్న గ్రామ సర్పంచ్ బస్వ ఏలేంద్ర వెంకన్న , ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు సీతారాంపురం హెల్త్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కమిటీ చైర్మన్ అంబటి యాకయ్య మరియు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కోర్ కమిటీ నిర్వహించిన సమావేశంలో మన సీతారాంపురం గ్రామాన్ని కనివిని రీతిలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తీర్మానించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని కోరారు. అన్ని రంగాలలో మన గ్రామ అభివృద్ధికి మన ట్రస్టు తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తీర్మానం చేశారు. సమావేశంలో ట్రస్టు చైర్మన్ అంబటి యాకయ్య, వైస్ చైర్మన్ పుప్పాల విష్ణు, డాక్టర్ హనుమాజీ, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీష్, కోశాధికారి ఆవుల రాజు, జాయింట్ సెక్రటరీలు పోరండ్ల మహేందర్, పుప్పాల సోమేశ్వర్, భాష్పాక సుధాకర్ మరియు సభ్యులు దొడ్డి రమేష్ పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక నెహ్రూ నగర్లో పోషక- ఆహారోత్సవం

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (పి,టి,ఎమ్) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోషక ఆహార ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పోషక- ఆహార దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రుల సహాయంతో తయారుచేసిన రకరకాల పోషకాలతో కూడినటువంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకువచ్చి ప్రదర్శించడం జరిగింది. అలాగే తయారు చేసే విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ డి సి చైర్పర్సన్ లావణ్య ఉపాధ్యాయులు నందిని ,లావణ్య, రజిత, వేద ప్రకాష్ జోషి, కరుణ చందన ప్రవళిక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంకతిపల్లిలో నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం



లక్షెట్టిపేట,డిసెంబర్22,తెలంగాణ పత్రిక:

సోమవారం రోజున అంకతిపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది .ఈ పాలక వర్గం లో సర్పంచ్ గా లింగంపల్లి లత-వెంకటేష్,ఉప సర్పంచ్ గా గణవేణి పోచకుమార్, వార్డు సభ్యులు ఎంబడి సాయి, చాతరాజు శ్రీనివాస్, అవునూరి సత్తయ్య,గణవేణి మౌనిక-తిరుపతి,ఎంబడి తిరుమల-తిరుపతి, కాలాల దుర్గ- రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు తదనంతరం ఉప సర్పంచ్ పోచకుమార్ మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు గారి సహాయం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని.పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించి గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తలకి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరిగేల చందు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్,గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# రత్నంపేట నూతన సర్పంచ్ గ్రామ సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



బోయిన్పల్లి, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామ నూతన సర్పంచ్ గా మరియు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో తథానంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఈరోజు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి హోదాలో అలాగే గ్రామ పౌరునిగా వినతి పత్రం అందజేయడం జరిగింది. నూతన ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ కూడా సానుకూలంగా స్పందించారు. సమస్యలు తీరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ పత్రిక ముఖంగా సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరికీ పేరుపేరునా సిపిఎం పార్టీ పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను..

# ధరావత్ రాంకోటి ని సస్పెండ్ చేసిన బిఆర్ఎస్

దేవరుప్పుల, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):




గోప్యా నాయక్ తండాకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు రాంకోటిని సోమవారం ఆ పార్టీ సస్పెండ్ చేసింది. బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పుల మండలం దరావత్ తండ గ్రామంలో ఈ నెల 17 న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓడిపోవడానికి కారకులయ్యారని అందువల్ల పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రాంకోటి ని సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీలో వెన్నుపోటు రాజకీయాలకు తావు లేదని ఆయనతోపాటు గ్రామ కార్యదర్శి తెలిపారు. ఈ రోజు నుండి బీఆర్ఎస్ పార్టీ తో బానోత్ రాంకోటికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## కొట్టి తారమ్మ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భద్రాద్రి కొత్తగూడెం : లక్ష్మీదేవి పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మాతృమూర్తి తారమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వెంకటేశ్వరరావు మాతృమూర్తి తారమ్మ మృతి బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు.

-లక్ష్మణ్ బాబు.

ఏటూరునాగారం (ములుగు)డిసెంబర్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్.



కాకులమర్రి కుటుంబాన్ని నన్ను ఇంత పెద్ద ఎత్తున ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర మొత్తం ఏటూరునాగారం వైపు చూసే విధంగా చేసిన ప్రజలందరికీ జీవితాంతం కాకులమర్రి కుటుంబం రుణపడి ఉంటుంది. ఏటూరు నాగారం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తారని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. గ్రామపంచాయతీని రాష్ట్రంలోని ఆదర్శవంత గ్రామం గా మీ అందరి సహకారంతో తీర్చిదిద్దుతాను. ప్రజలందరికీ మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అన్నదమ్ముల అందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.ఏదైనా సమస్య వస్తే నా దృష్టికి తీసుకురండి కచ్చితంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నదాన్ని 24 గంటల్లో సమస్యను పరిష్కారం చేసుకుందాం .ప్రజలకు ఏటూరు నాగారాన్ని అభివృద్ధి చేసి చూపిద్దాం మీ అందరి సహకారంతో మా లక్ష్యం ప్రజాసేవ చేయటమే మేము గెలిచింది ఇక్కడ ఉన్న గ్రామపంచాయతీలో దోచుకోవడానికి కాదు దాచుకోవడానికి కాదు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలిపి రాష్ట్రస్థాయిలోనే ముందు నిలిపే విధంగా మా కాకుల మర్రి కుటుంబం ముందు ఉంటుంది ఎన్నికల ముందు మీకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ పోతాం ప్రజాసేవ చేయడమే మా కర్తవ్యం.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఒక్క రూపాయి కూడా వృధా పోకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మీ అందరి అభిప్రాయాలు సలహాలు సూచనల మేరకు మా గ్రామ పంచాయతీ పాలకమండలి సూచనలు సలహాలు తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత కొత్త బట్టలు వారికి ఇవ్వడం జరిగింది.ఇంత పెద్ద మొత్తంలో వచ్చి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు.

## గుండం లో బిఎస్ఎన్ఎల్ టవర్ కోసం భూమి పూజ చేసిన నూతన సర్పంచ్ గట్టి కొమ్మక్క

-మాట నిలబెట్టుకున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 22. తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని గుండం లో ఇటీవల స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గట్టి కొమ్మక్క విజయం సాధించగా.. నేడు సర్పంచ్ గా.. ప్రమాణ స్వీకారోత్సవం గ్రామ ప్రథమ పౌరులుగా పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా.. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ప్రజలకు నిరంతరం సమాచారం అందించడం కొరకు బిఎస్ఎన్ఎల్. టవర్ ఏర్పాటు గుండం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గట్టి కొమ్మక్క, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి బిట్ల శ్రీనివాస్ లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, శ్రీలత, సుమన్, బాలు, హనీ, వినయ్, రాజు , వి. సోమయ్య, జిల్లా, మండల, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండలం: మండలంలోని వివిధ గ్రామపంచాయతీ సర్పంచ్ లు పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో చిన్నగోపతి సర్పంచ్ గా సవళ్ళ నాగేశ్వరరావు, అమ్మపాలెం సర్పంచ్ గా ఫేక్ గాలిబ్ పాషా, రాజ్య తండా సర్పంచ్ గా బానోత్ పుష్పావతి, తుమ్మలపల్లి సర్పంచ్ గా దేరంగుల వెంకటరమణ, బోడియా తండ సర్పంచ్ గా ఒడిత్య భద్రకాళి, తనికెళ్ళ సర్పంచ్ గా గడల కళావతి, పెద్దమునగాల సర్పంచ్ గా దేగల మరియమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్ లు వార్డు మెంబర్లు చేసి రికార్డులలో సంతకం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు ఈకార్యక్రమంలో వివిధ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు సర్పంచుల పదవి బాధ్యతల చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్నేహా సొసైటీలో ఘనంగా సపోజ్ క్రిస్మస్










విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక

ప్రేమ, శాంతి, కరుణ, జాలి,దయ, మరొకరికి సహాయం చెయ్యడం, సోదర భావాన్ని పెంపొందించడం వల్ల యేసు క్రీస్తును దేవుని కుమారుడిగా ప్రార్థించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారినితో పాటు ఫాస్టర్ రెవరెండ్ ఆరోన్ వక్తలు కొనియాడారు. క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని స్నేహ సొసైటీ దివ్యంగుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వారు పేర్కొన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యంగుల పాఠశాలలో క్రిస్మస్ పండుగ , ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకోని ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు...వేడుకల్లోభాగంగా పశువుల పాక, క్రిస్మస్ చెట్టు, అలంకరణ విద్యార్థిని,విద్యార్థులు యేసు ప్రభు, మరియమ్మ, గొల్లలు, గొర్ల కాపరులు లాంటి విభిన్న వేషధారణలో అందంగా ముస్తాబై ఏసుప్రభు జననం ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం సంబంధించి నాటక ప్రదర్శన ద్వారా తెలియపరిచారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఆరోన్ క్రిస్టియన్ సోదరులు హాజరై ప్రార్థన ద్వారా ఏసుక్రీస్తు జననం సంబంధించి క్లుప్తంగా వివరించారు...ప్రేమ, శాంతి, ఆనందాన్ని పరోపకారికి సహాయం చేయడం లాంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు.. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. దివ్యాంగులు అయినప్పటికీ యేసు ప్రభు వేషధారణతో పాటు నాటక ప్రదర్శనలు తిలకించిన అధికారులతో పాటు ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేశారు. యేసుక్రీస్తు దేవుని కుమారుడిగా, లోక రక్షకుడిగా జన్మించిన పవిత్ర దినంగా భావిస్తారని తెలిపారు. క్రిస్మస్ చెట్టు ఏర్పాటు, నక్షత్రాలు ఇళ్లను దీపాలతో అలంకరించడం లాంటివి ఎందుకు చేస్తారో క్లుప్తంగా వివరించారు..ఈ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాన్ని బోధిస్తుంది. సెమీ క్రిస్మస్ వేడుకలను ముందుగా జరుపుకుంటారని తెలిపారు.. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల,ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల,ప్రిన్సిపాల్ రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, చర్చి పాస్టర్ రెవరెండ్ ఆరోన్ కమిటీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, బాబా గౌడ్ , చర్చ్ కమిటీ కార్యదర్శి ప్రసన్నకుమార్, ప్రణయ్ కుమార్ మరియు జయపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గ్రామ సర్పంచ్ గా పదవీ ప్రమాణ స్వీకారం

లక్ష్మణ చందా మండల్ డిసెంబర్22, (తెలంగాణ పత్రిక)



లక్ష్మణ చందా మండల్, నర్సాపూర్ డబ్ల్యు గ్రామంలో నూతనంగా సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన రేణి మల్లేష్ ఉప సర్పంచ్ గా రోజా తన పాలకవర్గంతో గ్రామపంచాయతీ ఆవరణంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి ఈ ఎన్నికల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులతో నూతనంగా ఎన్నికైన వారందరూ సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి తమ విధులను స్వీకరించినారు అనంతరం నిర్మల్ ఎమ్మెల్యే ఇలాంటి మహేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లని సన్మానించారు మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లడం జరిగింది. గ్రామాలలో ఇప్పటివరకు గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల పరిపాలనలో ఉన్నాయి, పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గం కొలువుదీరడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కాలం ముగిసినది. ఇప్పటినుండి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐదు సంవత్సరాలు కాలం పాటు పదవిలో కొనసాగుతారు. సుదీర్ఘకాలం తర్వాత పంచాయతీ సర్పంచులు అధికారాన్ని చేపట్టనున్నారు. గ్రామపంచాయతీలో రెండు సంవత్సర కాలం పాటు నిధులు లేక ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేణు మల్లేష్ ఈరోజు ఏర్పాటు చేసినటువంటి ప్రోగ్రాంలో మాట్లాడుతూ ఈ గ్రామంలో నేను ఇలాంటి పదవిలో లేకున్నా నేను మన గ్రామంలో డ్రైనేజీలు అదేవిధంగా సిసి రోడ్లు పని చేయించడం జరిగింది నాకు గవర్నమెంట్ నుండి సగం బిల్లులు వచ్చి రాకున్నా నేను మన గ్రామంలో పని చేశాను ఇప్పుడు మీరందరూ ఆశీర్వదించి మన గ్రామంలో సర్పంచిగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా మీరు నా మీద పెట్టుకుని నమ్మకాన్ని నిలబెడతానని మీ అందరి ముంగట తెలపడం జరుగుతుంది ఈ గ్రామంలో ఉన్న సమస్యలను విడుదలవారీగా నేను చేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విడిసి పెద్దలు మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి గంగారెడ్డి సుధాకర్ రెడ్డి రత్నాకర్ లక్ష్మణ్ గంగాధర్ సురేష్ శంకర్ రాజేశ్వర్ మహేష్ జి సాగర్ భూమన్న గ్రామ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 139వ, జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, శ్రీనివాస రామానుజన్ 139 వ, జయంతి కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గూడూరు నందు ఘనంగా నిర్వహించి, గణిత రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ గణిత రంగోలి కార్యక్రమంలో ప్రథమ బహుమతి యశ్వంత్ రాజ్ టీం, ద్వితీయ బహుమతి నాగచైతన్య టీం, తృతీయ బహుమతి చాణిక్యాన్ టీం, కాన్స్లేషన్ కౌశిక్, కైలాస్ యువతేజలు గెలుచుకున్నారు. వీరిని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ. సునీత, పాఠశాల గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాక లక్ష్మి, ప్రమీల, రవికుమార్, అనిల్ కుమార్, శ్రీధర్ రాజు పాల్గొన్నారు.

## పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి హాజరైన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

దేవరుప్పుల, డిసెంబరు 23 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం లోని పెద్దమడుర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పాలకవర్గ ప్రతి నిధులను అభినందించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పాలకవర్గం ప్రతినిధులు గ్రామంలో గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

-ప్రజావాణికి 17 దరఖాస్తులు.

సంగారెడ్డి డిసెంబర్ 22(తెలంగాణపత్రిక) న్యూస్ ప్రతినిధి





ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత నిచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని నలు మూలల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. అర్జీదారుల నుండి వినతులు స్వీకరిస్తూ,వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 17 అర్జీలు రాగా, వాటిని సంబంధిత శాఖలకు తగిన చర్యలకు పంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి,ఆర్డీవోలు, రెవెన్యూ, పోలీస్,పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య,హౌసింగ్, వైద్య,ఆరోగ్యం, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## జన్నారం పల్లెల్లో 'కొత్త' వెలుగులు: కొలువుదీరిన నూతన పంచాయతీ పాలకవర్గాలు

- ఉత్సాహంగా సాగిన 29 పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం
- పల్లె ప్రగతే లక్ష్యమని నూతన ప్రతినిధుల ఉద్ఘాటన
- మండలవ్యాప్తంగా మిన్నంటిన విజయోత్సవ సంబరాలు

తెలంగాణపత్రిక ఉమ్మడిఆదిలాబాద్‌జిల్లాబ్యూరో జితేందర్

జన్నారం, మండలంలోని పల్లె పాలనలో కొత్త అధ్యాయం మొదలైంది. గత కొద్ది రోజులుగా మూడు విడతలుగా జరిగిన ఎన్నికల ఉత్కంఠకు తెరదించుతూ, ప్రజల తీర్పుతో విజయం సాధించిన నూతన ప్రజాప్రతినిధులు సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని మొత్తం 29 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో జన్నారం మండలంలోని పల్లె హృదయాలన్నీ నూతన నాయకత్వపు వెలుగులతో కళకళలాడాయి.

**సందడిగా గ్రామ పంచాయతీ కార్యాలయాలు**

సోమవారం ఉదయం నుండే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కార్యాలయాలను మామిడి తోరణాలు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గెలిచిన అభ్యర్థులు తమ అనుచరులు, కుటుంబ సభ్యులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులతో కలిసి ర్యాలీగా కార్యాలయాలకు చేరుకున్నారు. డప్పు చప్పుళ్లు, బాణసంచా పేలుళ్లతో జన్నారం మండలం మారుమోగింది.

**ప్రమాణ స్వీకార ఘట్టం**

నిర్ణీత ముహూర్తానికి ఎన్నికల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. సర్పంచుల బాధ్యత: ఎన్నికల్లో గెలిచిన 29 మంది సర్పంచులు రాజ్యాంగబద్ధంగా, నిష్పక్షపాతంగా సేవలందిస్తామని ప్రమాణం చేశారు. వార్డు సభ్యుల ఆత్మీయత: వార్డుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని వార్డు సభ్యులు ప్రమాణం చేశారు.

**ఉప సర్పంచుల ఎన్నిక:**

ప్రమాణ స్వీకారం అనంతరం వార్డు సభ్యుల మధ్య ఏకాభిప్రాయం లేదా ఓటింగ్ ద్వారా ఉప సర్పంచులను ఎన్నుకున్నారు. ఈ ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో శాంతియుతంగా ముగిసింది.

**అభివృద్ధి బాటలో పయనిస్తాం..**

బాధ్యతలు చేపట్టిన అనంతరం పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. "ఎన్నికలు ముగిశాయి, ఇక రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే మా



ఏకైక లక్ష్యం" అని ప్రకటించారు. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, వీధి దీపాలు మరియు సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పోలీసు బందోబస్తు.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మండల పరిషత్ అధికారులు (MPDO), తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి ప్రమాణ స్వీకార ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవంతో జన్నారం మండలంలోని 29 గ్రామాల్లో రాబోయే ఐదేళ్ల పాలనకు బలమైన పునాది పడింది. కొత్త పాలకవర్గాలు గ్రామాలను ఏ విధంగా తీర్చిదిద్దుతాయోనని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం

-ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి హర్షవర్ధన్
-గౌరవ అతిథిగా పరితోష్ పంకజ్, ఐపీఎస్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) సహకారంతో హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 'మోసాలకు పూర్తి విరామం' (ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్) పేరిట ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ అవగాహన పెంపొందించడం, సైబర్ నేరాల నివారణ లక్ష్యంగా చేపట్టిన ఆరు వారాల రాష్ట్రస్థాయి ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఐపీఎస్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పు, నేరస్థులు ఉపయోగిస్తున్న సాధారణ మోసపూరిత పద్ధతులను వివరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలకు గురయ్యే అవకాశముందని, మొబైల్ పరికరాల్లో హానికరమైన సాఫ్ట్‌వేర్ సులభంగా ఇన్‌స్టాల్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇవి బ్లాక్ మెయిల్, ఆర్థిక



దోపిడీ, డేటా దుర్వినియోగానికి దారితీస్తాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ (తెలంగాణలో నిషేధితం), ఆన్‌లైన్ చాటింగ్ వంటి వాటిలో పాల్గొనేటప్పుడు విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పరితోష్ పంకజ్, ఐపీఎస్, గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటీపీ మోసాలు, పెట్టుబడి మోసాలు, పార్శిల్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, హానికరమైన ఏపీకే ఫైల్ ట్రాపులు, నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, లేదా మోసం జరిగిన గంటల వ్యవధిలో cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి



స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్–కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి అధ్యక్షత వహించారు. సైబర్ సురక్షిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాముల వ్వాలంటూ విద్యార్థులతో సైబర్ భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు, ఆడియో క్లిప్పులు, జింగిల్స్, ఇతర సమాచార సామగ్రిని ఆవిష్కరించి విడుదల చేశారు. నోడల్ అధికారి డీఎస్పీ కే.వి. సూర్యప్రకాశ్, బీటెక్ మొదటి సంవత్సరం సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, పటాన్‌చెరు ఎస్‌హెచ్‌వో వినాయక్ రెడ్డి, టీజీసీఎస్బీ ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుంది

-గీతంలో జాతీయ గణిత దినోత్సవంలో ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుందని, మానవులను ఇతర అన్ని జీవ జాతుల నుంచి వేరు చేస్తుందని ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత, గణాంక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. జ్ఞానం జీవనాన్ని సౌకర్యవంతం చేయడమే కాకుండా, నాగరికతను నిలబెట్టి మానవాళిని శాశ్వతంగా ముందుకు నడిపించే శక్తిని కలిగి ఉందని ప్రొఫెసర్ కన్నన్ పేర్కొన్నారు. మానవ జ్ఞానం నాగరికతకు, విశ్వాసానికి రెండింటికీ ఉద్దేశ్యాన్ని అందించే అత్యంత శక్తివంతమైన



సాధనమని అభివర్ణించారు. 'పూర్ణాంక కారకం, ఫోరియర్ పరివర్తన, క్వాంటం అల్గోరిథంలు' అనే అంశంపై ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. క్వాంటం ఫ్యాక్టరింగ్‌లోని కీలక దశలను సులభంగా వివరించి, గణిత శాస్త్రంలో జరుగుతున్న ఆధునిక పరిశోధనల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా సభాధ్యక్షత వహించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కార్యక్రమ లక్ష్యాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ వివరించారు. గణిత శాస్త్ర ఆలోచన



మానవ డీఎన్ఏలో, సంస్కృతిలో లోతుగా నిక్షిప్తమై ఉందని ప్రొఫెసర్ వంశీ కృష్ణ నార్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జున రెడ్డి సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమ్మరి, విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర దీప, సుష్మిక తదితరులు పాల్గొన్నారు.ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా ఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

## గణపవరం లో ఘనంగా వైసిపి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ: డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

వైయస్ జగన్మోహన్ రెడ్డి యూత్ గణపవరం వారి ఆధ్వర్యంలో ప్రజాసేవకు అంకితమైన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా గ్రామములో నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నిరుపేదలను ఆదుకున్న గొప్ప నాయకుడు అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు నిరుపేదలకు అనేక సమక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు గ్రామములో వైయస్ జగన్మోహన్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మునుముందు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సెంటర్లో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంచూరి శ్రీధర్ రెడ్డి, తరుణ్ రెడ్డి ,ఆదిరెడ్డి



,గౌతంరెడ్డి, సురేష్ రెడ్డి, నాగిరెడ్డి ,అంచూరి అనిల్ రెడ్డి ,గడ్డం అనిల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి జంగం శ్రీను, కోటిరెడ్డి , గోవర్ధన్ రెడ్డి ,జి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

-పోటీపరీక్షల ద్వారా ప్రతిభ మెరుగుపడుతుంది
-ఎండి. సలీం షరీఫ్ మండల విద్యాధికారి కోదాడ



కోదాడ : డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా గణిత శాస్త్ర విభాగం సారధ్యంలో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. క్విజ్ పోటీలు విద్యార్థుల గణిత ప్రతిభను మెరుగుపరుస్తాయని పోటీ పరీక్షలకు ప్రేరకంగా ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు విజేతలు విద్యార్థులను. అభినందించినారు. క్విజ్ పోటీ విజేత విద్యార్థుల ప్రథమ స్థానం హరి, మణికంఠ జగదీష్ ,మై మూన్, విశాల్ ద్వితీయ స్థానం లో అచ్యుత్, రహమతుల్లా, గోపీచంద్ , పవన్ లకు బహుమతులు అందించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ కార్యక్రమ నిర్వాహకులు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాండురంగా చారి, ఖాజామీయా , వేణు కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస రావు, సక్రు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీ లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 22



భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు,శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి, సాధన చేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేల నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్ర పాటలతో చేసిన డ్యాన్సులు అలరించాయి.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



కోదాడ : డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

శ్రీ చాణక్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు పాల్గొని రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటారని, భారతదేశ గౌరవ ప్రతిష్టలను తన ప్రతిభా పాటవాలతో విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి రామానుజన్ అని తన జ్ఞాపకశక్తి అనన్య సామాన్యమైనది అని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఎస్ఎస్ రావు అన్నారు. రామానుజన్ సంఖ్య 1729 అని ఆ సంఖ్యను విద్యార్థులు ప్రదర్శించిన తీరును ,ఈ సందర్భంగా విద్యార్థులు గణితం మీద తయారు చేసిన పలు అంశాలను వారి ద్వారా తెలుసుకొని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి,అధ్యాపకురాళ్ళు రత్న కుమారి, సుజాత, ఉష తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మాట్లాడుతూ గణిత దినోత్సవ ప్రాధాన్యతను, గణితానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు తయారు చేసిన మాథ్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది. తరువాత విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేదప్రకాష్, కరుణ, చందన, ప్రవళిక పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులో సర్పంచ్ గా కేతావత్ కళ్యాణ్

## -గర్విపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కేతావత్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



తలకొండపల్లి మండలం గర్విపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కేతావత్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గర్విపల్లి, గర్విపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎస్టి రిజర్వుడు కావడంతో డిగ్రీ పూర్తి చేసిన విద్యావంతుడైన కేతావత్ కళ్యాణ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. గర్విపల్లి గ్రామపంచాయతీ మొత్తం ఓట్లు 430 ఓట్లకు 412 ఓట్లు పోల్ కావడంతో కేతావత్ కళ్యాణ్ కు 206 ఓట్లు రాగా 08 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు, గర్విపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గ్రామంలో డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తానని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు వచ్చేటట్టు కృషిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్యాణ్ తో పాటు ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి నరసింహ, స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శబరిమలైకి వెళ్లే భక్తులకు శుభవార్త

## -హుజురాబాద్ నుంచి శబరిమలైకి సూపర్ లగ్జరీ సర్వీస్..

హుజురాబాద్, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాల అయ్యప్ప స్వామి భక్తులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో శుభవార్త వెలువడింది. ప్రతి ఏడాది మకరజ్యోతి, మండల పూజల సందర్భంగా లక్షలాది మంది అయ్యప్ప భక్తులు శబరిమలైకి ప్రయాణం చేసే నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం హుజురాబాద్ నుంచి నేరుగా శబరిమలైకి ప్రత్యేక సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సును ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ తెలిపారు. ఈ సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సు జనవరి 12వ తారీకు (ఆదివారం) మధ్యాహ్నం 1.00 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరి, జమ్మికుంట మీదుగా శబరిమలైకి చేరుకుంటుందని వెల్లడించారు. ఈ సర్వీస్ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా, భద్రతతో శబరిమల యాత్రను పూర్తిచేసుకునే అవకాశం కలగనుందని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బస్సులో విశాలమైన సీటింగ్ సదుపాయం, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, కుటుంబ సమేతంగా ప్రయాణించే భక్తులకు ఈ సూపర్ లగ్జరీ సర్వీస్ ఎంతో అనుకూలంగా ఉండనుందని డిపో అధికారులు తెలిపారు. శబరిమల యాత్రకు వెళ్లదలచిన అయ్యప్ప స్వామి భక్తులు ముందస్తుగా టికెట్లను బుక్ చేసుకోవాలని, టికెట్ల వివరాలు, ఛార్జీలు, ఇతర సమాచారం కోసం హుజురాబాద్ డిపో కార్యాలయాన్ని లేదా ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించాలని సూచించారు. భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ, ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సర్వీస్‌ను ఉపయోగించుకొని భక్తులు తమ శబరిమల యాత్రను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకోవాలని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీందర్ నాథ్ కోరారు.

# కొడకండ్ల గ్రామ నూతన సర్పంచ్‌గా దూలం మమత సతీష్





## - ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న పాలకుర్తి ఎంఎల్యే యశస్విని రెడ్డి

జనగాం జిల్లా కొడకండ్ల, తెలంగాణ పత్రిక డిసెంబర్ 22

మండలకేంద్రంలో సర్పంచ్ గా గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దూలం మమత -సతీష్ , వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన అభ్యర్థిపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన దూలం మమత సతీష్ గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదు, సేవకు సంబంధించినదని, గ్రామ ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్యా-వైద్య సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన దూలం మమత సతీష్ మహిళలకు ఆదర్శంగా నిలిచి, మహిళా సాధికారతకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో ఐక్యత, సమైక్యతతో ముందుకు సాగుతూ, పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికే కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు పసునూరి మధుసూదన్, అందె యాకయ్య, మసురం రవీందర్, భిక్షపతి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దుతాం

-పల్లెల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ మార్క్ కనపడాలి.
-అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం.
-ఆదర్శవంతమైన పాలన కొనసాగించాలి.
-హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక).




వీణవంక మండలం మామిడాలపల్లి లో సర్పంచ్ గా రామోజు చంద్రమౌళి, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా కర్ర విజయ భగవాన్ రెడ్డి,లస్మక్క పల్లి గ్రామ సర్పంచ్ గా గెల్లు శ్రీనివాస్ ల,ఆయా గ్రామాల పంచాయతీ ఉప సర్పంచుల, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారానికి ప్రణవ్ బాబు విచ్చేసి,సన్మానం చేసి గ్రామపంచాయితీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామపంచాయితీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గ్రామాల్లో నెలకున్నసమస్యలకు, వాటి పరిష్కారానికి వారధిగా గ్రామ సర్పంచుల పాలన కొనసాగించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాల్లో నూతనంగా కొలువుదిరిన గ్రామ పంచాయతీల పాలకవర్గ నూతన ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని,సమస్యలపై ఈ ప్రాంత బిడ్డగా తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి జరిగిందనీ గ్రామాల్లో కూడా అదే రకమైన పాలన కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-అన్ని మతాలను గౌరవించాలి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక






పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో పటాన్చెరు డివిజన్ పాస్టర్ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిమాన్వితుడైన ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమించుకుంటూనే, ఇతర మతాలను గౌరవించే సంస్కృతి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని తెలిపారు. సొంత నిధులతో 30కి పైగా చర్చిల నిర్మాణానికి సహకరించామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా క్రైస్తవులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పాస్టర్ భాస్కర్ రావు, పలువురు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామికి వైభవంగా అభిషేకాలు

-కన్నుల పండుగగా పడిపూజ మహోత్సవం.
-పడిపూజ దాతగా గీతాంజలి డిజి స్కూల్ చైర్మన్ వేములపల్లి జయశ్రీ సుబ్బారావు
-మహా అన్నదాన దాతలుగా శ్రీ ధర్మశాస్త అయ్యప్ప మిత్రబృందం,ఇతర దాతలు

నర్సంపేట డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక




నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ సిల్వర్ జూబ్లీ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో నర్సంపేట పట్టణ గీతాంజలి డిజి స్కూల్ అధినేత వేములపెల్లి జయశ్రీ సుబ్బారావు, వేములపల్లి అపర్ణ రాహుల్ చౌదరి, బత్తుల రచన చౌదరి, లక్ష్మి బాలాజీ సాయి విశ్వనాథ్ కుటుంబ సభ్యులు పడిపూజ దాతలుగా ఉన్నారు.దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు. అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో సామూహిక పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది. మండల పూజల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 39 వ రోజుకు చేరుకున్న తరుణంలో అన్నదాతలుగా అయ్యప్ప దేవాలయ గురుస్వామి బోట్ల నాగరాజు ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్తా అయ్యప్ప మిత్రబృందంతో పాటు సాయి సుప్రీత కర్షన్, దొడ్డ సాయి భవన, లింగాల సంధ్య రణదీర్ రెడ్డి ఉన్నారు.

**గజమాలతో సత్కారం..**

పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలు గీతాంజలి డిజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి జయశ్రీ సుబ్బారావు కుటుంబ సభ్యులను శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇరుకు కోటేశ్వర్ రావు, చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్ కుమార్, మల్యాల రాజు, గురుస్వాములు సంజీవ రావు, బొట్ల నాగరాజు, యాదగిరి, రాయసాబ్, అంకూస్‌గౌడ్, శ్రీధర్మశాస్తా అయ్యప్ప మిత్రబృందం, చంద్రమౌళి గౌడ్, భరత్, రాజు,కందుల శ్రీనివాస్ గౌడ్, మాలాదారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**-వ్యవస్థాపక అధ్యక్షురాలు సుశీల గోపాలాన్‌కు జోహార్లు**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక



బీరంగూడలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా సంఘం పిలుపులో భాగంగా బీరంగూడలో ఐద్వా జెండాను ఆవిష్కరించి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు సుశీల గోపాలాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయిని లలిత, సునీతలు మాట్లాడుతూ, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. 2026 జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఈ మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 1000 మందియి ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలతో పాటు మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చ జరుగుతుందని అన్నారు. ఈ జాతీయ మహాసభలను జయప్రదం చేయడానికి రాష్ట్ర నలుమూలల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, మల్లేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

నర్సంపేట/ నెక్కొండ డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై కాంగ్రెస్ పార్టీ కఠిన నిర్ణయం తీసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిర్రు ఎల్లయ్యతో పాటు పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రెడ్డబోయిన కుమారస్వామిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాకయ్య వెల్లడించారు. పార్టీ విధానాలు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఇకనుండి బిర్రు ఎల్లయ్య, రెడ్డబోయిన కుమారస్వాములకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధాలు ఉండవని అధికారికంగా ప్రకటించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాకయ్య తీసుకున్న ఈ నిర్ణయానికి గ్రామ పార్టీ నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో సర్పంచ్ కోలా లక్ష్మణ్, గర్నెపెల్లి సమ్మిరెడ్డి, రామసహాయం ఉపేందర్ రెడ్డి, గర్నెపల్లి రాంరెడ్డి,ఇనుగాల శ్రీనివాసరెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ క్రమశిక్షణ, ఐక్యతే కాంగ్రెస్ బలమని, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడే వారిపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజాపక్షంగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.


Dt: 22-12-2025

# 28న జరిగే ఎం సి పి ఐజిల్లా స్థాయి శిక్షణ తరగతులు విజయవంతం చేయండి

కామారెడ్డి, డిసెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు ఉమ్మడి జిల్లా నిజాంబాద్ నుంచి కామారెడ్డి జిల్లా కమిటీ రెండు కమిటీలు కలిపి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులు విజయవతానికి ఉమ్మడి జిల్లా నాయకత్వం హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ శిక్షణ తరగతులు ఈ కాలంలో విన్నవారికి చాలా దోహదపడతాయని అలాగే శిక్షణ తరగతులు ఎన్నో వాటిని అమలు చేస్తే భవిష్యత్తులో అనేక సమస్యల నుంచి బయటపడే మార్గాలు తెలుసుకోవచ్చని ఈ శిక్షణ పాల్గొన్న వారికి అర్థమయ్యే విధంగా బోధించడం జరుగుతుందని అందరూ సమయానికి హాజరై శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని ఆయన కోరారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన కేంద్రం తెల్చినటువంటి నాలుగు కోట్ల లను రద్దుచేసి 44 కోట్లుగా యధా విధంగా కొనసాగించాలని తదితర డిమాండ్లతో ఈ శిక్షణ తరగతులు బోధించడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు సదానందం రాజు తదితరులు పాల్గొన్నారు.



# భిక్కనూరు అభివృద్ధికి ‘నవ’ సంకల్పం:
# నూతన పాలకవర్గం ముందు ప్రజా ఆకాంక్షల చిట్టా!

**- “అధికారం బాధ్యతగా మారాలి..**
**-అభివృద్ధి ఇంటింటికీ చేరాలి!“**

భిక్కనూరు డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )




భిక్కనూరు, డిసెంబర్ 22: భిక్కనూరు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరిన వేళ, స్థానిక ప్రజల్లో ఆశలు, ఆకాంక్షలు చిగురించాయి. గ్రామాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై ఉక్కుపాదం మోపి, భావితరాలకు స్వచ్ఛమైన, సుందరమైన భిక్కనూరు ను అందించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రతినిధుల ముందు పౌరులు ప్రధానంగా ఐదు డిమాండ్లను ఉంచారు.

**-కాలుష్య రహిత భిక్కనూరు: పరిశ్రమలపై ఉక్కుపాదం**

గ్రామం చుట్టూ వెలుస్తున్న పరిశ్రమల వల్ల వాయు,జల కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇట్టి అంశాన్ని త్వరితగతిన పరిష్కారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల కోరిక మేరకు కొత్త పరిశ్రమలకు అనుమతులు నిరాకరించాలి. ఉన్న పరిశ్రమలు నిబంధనలు పాటించేలా కఠిన వైఖరి ప్రదర్శించాలి. మన ఊపిరితిత్తులను, నేలతల్లిని కాపాడుకుంటూ, రాబోయే తరాలకు విషపూరితం కాని గ్రామాన్ని అప్పగించడం మన అందరి భాద్యత..

**-కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం**

గత కొన్నేళ్లుగా కోతుల గుంపులు ఇళ్లపై, పడి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నిత్యావసర పనులు చేసుకోవాలన్నా, పిల్లలు బయట తిరగాలన్నా భయం నెలకొంది. ఈ కోతుల బెడద నుండి గ్రామస్తులకు విముక్తి కలిగించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**-విద్యా రంగం - అక్రమ నిర్మాణాల కట్టడి**

ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితేనే సామాన్యుడి బిడ్డకు నాణ్యమైన చదువు అందుతుంది. ప్రభుత్వ పాఠశాలలు స్కూళ్లలో కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు కల్పించడంలో పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దాతల సహాయం తీసుకొని పిల్లలకి కావాల్సిన అదునాతన టెక్నాలజీ దగ్గర చేసే పరికరాలు అందించేలా చర్యలు తీసికోవాలి. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు పెంచేలా కృషి చేయాలి.

గ్రామంలో వెలుస్తున్న అక్రమ కట్టడాలను అరికట్టి, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి బాటలు వేయాలి లేదంటేభవిష్యత్ లో పెద్ద ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.

**-క్రీడలకు ప్రోత్సాహం - యువతకు చేయూత**

గ్రామంలో ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళు ఉన్నారు. సరైన మైదానాలు, క్రీడా సామగ్రి లేక వారు వెనుకబడిపోతున్నారు. యువతను క్రీడల వైపు మళ్లించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని క్రీడాకారులు కోరుతున్నారు. జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కనీస అవసరాలు లేకుండా ఇలాంటి ఫలితాలు వస్తున్నాయి అంటే వారికి కావాల్సిన వసతులు కల్పిస్తే రాష్ట్ర స్థాయిలో మంచి పేరు వస్తుంది.

**-ఆహ్లాదకరమైన వాతావరణం: పార్కుల ఏర్పాటు**

పెద్దలు ప్రశాంతంగా కూర్చోవడానికి, పిల్లలు ఆడుకోవడానికి గ్రామంలో ఒక్క పార్కు కూడా లేని లోటు కనిపిస్తోంది. పచ్చదనంతో నిండిన పార్కులను నిర్మించి, గ్రామాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ప్రజలు విన్నవిస్తున్నారు. పిల్లలకి పెద్దలకి అందుబాటులో పార్కులు ఉంటే ఎంతో ఉపయోగకరం.ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు నూతన పాలకవర్గంపై ఉంది. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టి, మౌలిక వసతులు కల్పించి, భిక్కనూరు ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

## ముధోల్ మండలంలో కొలువుదీరిన సర్పంచ్ లు





ముధోల్:22డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని 19 గ్రామపంచాయతీలలో నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల పాలక వర్గాలు ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ప్రమాణ స్వీకారం సోమవారం చేశారు.షబానా బేగం (ముధోల్)ఆరిఫ్ ఉద్దీన్ (తరోడ)ఆత్మ స్వరూప్ (మచ్కల్ ) రావుల లావణ్య (అష్ట),మౌనిక (బ్రాహ్మణ గావ్) రమేష్ (వడ్తల్)నక్క మల్లేష్ (రువ్వి) మహాలింగి లక్ష్మి (చింతకుంట),మేకల అనురాధ (ముద్గల్)అప్పల రాజు (గన్నోర) సర్వేష్ (చించాల), కిష్టయ్య (బోరిగాం)నారాయణ (కారేగాం) కాలేవార్ రుచిత (విట్టొలి,)గంగాధర్ (రాంటేక్), ధూమ్ నాయక్ (ఎడ్ బిడ్ తాండ), రామ్ చందర్ రెడ్డి (ఎడ్ బిడ్) రాథోడ్ జైశ్రీ బాయి (విట్టొలి తాండ) గ్రామాల్లో నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరస్తామన్నారు. తమపై నమ్మకంతో ప్రజలు ఓటు వేసి గెలిపించడంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతో మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రజావాణిలో అపూర్తి రోడ్డు సమస్యపై వినతి

**-కట్ల చంద్రశేఖర్ రెడ్డి..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 22,(తెలంగాణ పత్రిక)




ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కట్ల చంద్రశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి సర్కిల్21 పరిధిలోని చందానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తి కమిటీ హాల్‌కు వెలే ప్రధాన రోడ్డు గత ఏడు నెలలకుపైగా పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అపూర్తిగా ఉన్న రోడ్డు కారణంగా స్థానికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన వివరించారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు కట్ల చంద్రశేఖర్ రెడ్డి.ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

## భీమారం సర్పంచిగా
## ఉప్కమల్ల విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం

భీమారం, డిసెంబర్ 22, తెలంగాణ:



భీమారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ఉప్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు సోమవారం రోజున భీమారం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం భీమారం సర్పంచ్ ఉప్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నాద్యేయమని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యపై అవగాహన ఉందని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో సమన్వయంగా ఉండి తోటి పాలకమండలితో కలిసి బీమారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వార్డ్ సభ్యులకు సన్మానం



భీమారం, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక:

భీమారం గ్రామ పంచాయతీ లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు చిలకాని మణిమాల , భైర్నేని సంధ్య రాణి, పూసాల కిరణ్య బాబు, అయిత అనూష, జంగపెల్లి రాణి, కోట రవి లకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మీ-తిరుపతి గార్లు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్, పూసాల రమేష్, కోట రాజేష్ లు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గ్రామీణ అభివృద్ధికై గ్రామీణ బ్యాంకు పథకాలు

### -జాగృతి ఫౌండేషన్ విజయవాడ కళాజత బృందాల వారిచే అవగాహన..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతి నిది తెలంగాణ పత్రిక (డిసెంబర్, 22)

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం అకిన పల్లి. గ్రామపంచాయతీ ప్రాంగణంలో ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కొరకై జాగృతి ఫౌండేషన్ విజయవాడ వారి కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా వీర్నాలకృష్ణ కళాజాత బృందం ప్రదర్శన చేసియున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుంది అలాగే జీవనజ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి 436 చెల్లిస్తే జీవిత బీమా రెండు లక్షలు వర్తిస్తుంది అలాగే జంధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరవబడును చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకై ఎడ్యుకేషన్ లోన్లు మరియు కార్ లోను బైక్ లోన్ అగ్రికల్చరల్ లోన్ ఏ లోనైనా అతి తక్కువ సమయంలోనే కంప్లీట్ చేస్తే విధానాన్ని మన గ్రామీణ బ్యాంకుల్లో జరుగుతుందని సైబర్ మోసాలు అరికట్టే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ శ్రీమతి కటంగురి గూరి జ్యోతి రెడ్డి. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రామ్ నర్సింహారెడ్డి. ఎఫ్ఎల్సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్. టీజీబీ మేనేజర్ అనిల్ కుమార్. మరియు కళాకారులు పాల్గొన్నారు.

## లివర్ వ్యాధి బాధితుడికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

### -మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా ముర్కి వంశీ కృష్ణ

### -11వ సారి రక్తదానం

కామారెడ్డి, డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ముర్కి వంశీ కృష్ణ 11 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గాంధీ ఆస్పత్రి లో లివర్ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న మెదక్ జిల్లా కొప్పుల పల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి (48) కి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో వారికి కావలసిన రక్తదాతలు దొరకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ సంప్రదించడం జరిగిందని వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి తోటి వారి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత వంశీకృష్ణ కు అభినందనలు తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లాప్రజావాణిలో 60 దరఖాస్తులు

### -కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, డిసెంబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో మొత్తం 60 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, డీడబ్ల్యూఓ (ఐబొ), వ్యవసాయం, విద్య, వైద్యం, పెన్షన్ తదితర శాఖలకు సంబంధించిన 60 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎలక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి ఈరోజు మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి 52 మంది విద్యార్థులు నామినేషన్ వేయగా 12 మంది అభ్యర్థులు పోటీల్లో నిలిచారు వారందరికీ ఈరోజు విద్యార్థుల చేత ఓట్లు వేయించడం జరిగింది ఈ మొత్తం ప్రక్రియలో ఎన్నికల అధికారులు అధికారులుగా విద్యార్థులు నియమించి ఈ ప్రక్రియ మొత్తం విద్యార్థుల చేతనే నిర్వహించడం జరిగింది భారత ఎన్నికల విధానం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల విధానం యొక్క సరళి విద్యార్థులకు అవగతం కావడానికి ప్రజాస్వామ్యాన్ని రక్షించుటలో ఓటు పాత్ర తెలియజేయడానికి ఎన్నికలు నిర్వహించామని నిర్వాహకులు సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు గుగులోతు రాజు అశోక్ కుమార్ అన్నారు మొత్తం ఎన్నికల ప్రక్రియకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా పాఠశాల హెడ్మాస్టర్ గంగా కిషన్ వ్యవహరించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊదొండా రవి,పోలీసు కృష్ణాజీ రావు, చాట్ల వంశీ,సలీం,పిడుగు మమతా సాయిబాబా,సుగుణ,మహేష్,పండు శ్రీకాంత్,పెద్దోళ్ల శశిధర్ రావు కానకుంట గోవర్ధన్ రాజు పాటిల్ కాసర్ల రవీందర్ నిట్టు వెంకట్రావు తదితరులు



పాల్గొని విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# రెండేళ్ల నిరీక్షణకు ముగింపు

### -అశ్వరావుపేట మండలంలో పంచాయతీలకు నూతన ఊపిరి

అశ్వరావుపేట ఆర్ సి,డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మండల వ్యాప్తంగా గత రెండు సంవత్సరాలకు పైగా గ్రామపంచాయతీలలో సర్పంచుల పీఠాలు ఖాళీగా ఉండటంతో పాలనలో ఏర్పడిన స్థబ్ధతకు ఎట్టకేలకు ముగింపు లభించింది. ఈ కాలంలో గ్రామీణ ప్రజలు ఎదుర్కొన్న పరిపాలనా ఇబ్బందులు, అభివృద్ధి పనుల నిలిచిపోవడం, మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా వేధించాయి. ఈ నేపథ్యంలో సోమవారం నాడు మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేయడంతో గ్రామాల్లో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధుల లేమితో కొన్నాళ్లుగా నిష్క్రియ స్థితిలో ఉన్న గ్రామపంచాయితీలు ఇకపై మళ్లీ చురుకుగా పనిచేస్తాయన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రమాణ స్వీకారోత్సవాల సందర్భంగా గ్రామస్తులు నూతన పాలకవర్గాలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక అవసరాలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, గ్రామసభల నిర్వహణ, ప్రజలతో నేరుగా సంప్రదింపులు పెంచాలని వినతులు వెల్లువెత్తాయి. రెండేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి, గ్రామపంచాయితీల రూపురేఖలు మార్చే దిశగా నూతన సర్పంచులు నాయకత్వం వహించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పాలనలో బాధ్యత, సమన్వయం, ప్రజాసేవ ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగితేనే ప్రజల విశ్వాసానికి న్యాయం చేసినట్లవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా అశ్వరావుపేట మండలంలో నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారంతో గ్రామీణ పాలనకు కొత్త ఆరంభం జరిగినట్లుగా కనిపిస్తుండగా, ఈ అవకాశం గ్రామాల అభివృద్ధికి ఎంతవరకు దోహదపడుతుందో అన్నది







రాబోయే రోజుల్లో తేలనుంది.

# నేడు జాతీయ రైతుల దినోత్స వం

### -లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,డిసెంబర్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత దేశం వ్యవసాయ ఆధారిత దేశం రైతు దేశానికి వెన్నుముక కానీ నేటి పరిస్థితు లు రైతుల ఆత్మహత్యల తో రైతు దైన్యమైన స్థితిలో ఉన్నా రు. చౌదరి చరణ్ సింగ్ రైతు నాయకుడు చౌదరి చరణ్ సింగ్ రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. వ్యవ సాయంగ్రామీణఅభివృద్ధి,సంస్కరణ లు వ్యవసాయవిధానా లు రైతుల కు మేలుచేసింది. రైతు బలంగా ఉన్నప్పుడే దేశం బలంగా ఉంటుంది అని ఆయ న విశ్వాసం.నేటి కాలం లో రై తులు అనేకసమస్యలనుఎదు ర్కొంటున్నారు.వాతావరణ మార్పులు, అనియత వర్షా లు,కరువులు, వరదలు పంట లనునష్టపరుస్తున్నాయి,పంటల ధరల అస్థిరత రైతు పండిం చిన పంటకు తగిన గిట్టుబాటు ధరలభించడంలేదు,పెరుగుతున్న సాగు ఖర్చులు విత్తనాలు ఎరువులు, పురుగుల మందు లు విద్యుత్ ఖర్చులు పెరుగు తుండగా ఆదాయం మాత్రమే అదే స్థాయిలో ఉంది.యువత వ్యవసాయం నుంచి దూరం కావడం లాభాలు తక్కువగా ఉండడంతో యువత వ్యవ సాయాన్ని వదిలి ఇతర రంగా ల వైపు వెళు తుంది ఇన్ని సమ స్యలు ఉన్నా కూడా కొన్ని సానుకూల మార్పులు కూడా కనిపిస్తున్నాయి ఆధునికసాంకే తిక వినియోగం డ్రిప్ ఇరిగేషన్ సేంద్రీయవ్యవసాయంప్రభుత్వ పథకాలు పంటలబీమా,డిజిట ల్ మార్కెట్లు రైతు ఉత్పత్తి సంఘాలు,రైతుల అభివృద్ధి కి చేయవలసినవి పంటలకు గిట్టుబాటు ధరలు కచ్చితంగా అమలు చేయాలి. వాతా వర ణం అనుకూల వ్యవసాయం ప్రోత్సహించాలి రైతులకు సాంకేతిక శిక్షణ అందించాలి రుణ వ్యవస్థను సులభతరం చేయాలి యువతను వ్యవ సాయానికి ఆకర్షించే విధానా లు తీసుకురావాలి జాతీయ రైతు దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు రైతుల జీవి తాలపై మన బాధ్యతను గుర్తు చేసే రోజు రైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది.చరణ్ సింగ్ గారి ఆశయాలు ఆచరణలో పెట్టి రైతులకు గౌరవం భద్రత ఆదాయం అందించవలసిన బాధ్య త ఉంది రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు కొరి విలను తొలగించాలి ఉచిత విద్యుత్ తో పాటు సబ్సిడీలు అందించుటలో మార్కెట్ సౌకర్యాలు కల్పించడం లో ప్రభుత్వాలు తూతూ మంత్రం గా కాకుండా బాధ్యతగా అమ లు చేయాలి నకిలీ విత్తనాల పైన కూడా ఉత్పత్తిదారుల పైన కఠిన చర్యలు తీసుకోవా లి. రైతులు నకిలీ విత్తనాల వల్ల నకిలీ ఎరువుల వల్ల కూడాతీవ్రంగానష్టపోతున్నారు పండిన పంట కూడా సకాలంలో కొనుగోలు చేయక మధ్య దళారీలు ప్రవే శం చేసి రైతులకు తూతూ మంత్రంగా ధర చెల్లిస్తున్నారు.







అందరికీ హక్కులున్నాయి కా నీ రైతు దేశానికి వెనుక చెప్పు కుంటు న్నాం కానీ అతనికి వెన్నుముక నేమనందిగజారుస్తున్నాం.

# గ్రామ గ్రామాన కొలువుదీరిన గ్రామపంచాయతీ నూతన పాల కవర్గాలు

- శాలువాలతో ఘనంగా సన్మానించిన గ్రామస్తులు..

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం సోమవారం కన్నుల పండుగ గా జరిగింది. వీణవంక, నర్సింగాపూర్,కనపర్తి, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, శ్రీరాముల పేట, కోర్కల్, రెడ్డిపల్లి, లస్మక్కపల్లి, మామిడాలపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. వీణవంక గ్రామం లో దాసరపు సరోజన –రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ గా తాళ్లపల్లి మహేందర్, పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచిగా గజ్జేల మొగులయ్య ప్రమాణస్వీకారం చేయగా, కొండపాకలో దాట్ల వీరస్వామి, హిమ్మత్ నగర్ లో జడల శ్రీకాంత్, నర్సింగాపూర్ గ్రామంలో





జడల రమేష్, బ్రాహ్మణపల్లి లో మండల కుమారస్వామి, శ్రీరాముల పేట లో మ్యాడగోని తిరుపతి, కోర్కల్ లో పూదరి రమ్యకృష్ణ, రెడ్డిపల్లి లో కర్ర విజయభగవన్ రెడ్డి, లస్మక్క పల్లి లో గెల్లు శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవాన్ని గ్రామస్తుల సమక్షంలో కన్నుల పండుగ గా జరుపుకున్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు నూతన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. సాయంత్రం సమయాన విజయోత్సవ ర్యాలీని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రజలు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొలువు దీరిన పంచాయతీ పాలకవర్గాలు

- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు
- ఘనంగా సత్కరించిన నాయకులు గ్రామ పెద్దలు
- ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేస్తామన్న నూతన పాలకమండలి

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,22 (తెలంగాణ పత్రిక):

గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. ఇన్నాళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలకు ఇక విముక్తి జరిగింది. ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా నాయకులు గ్రామస్తులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు






చేపట్టారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రజలు శాలలతో సత్కరించుకున్నారు. సుమారు 2 సంవత్సరాల తర్వాత పల్లెలకు ప్రత్యేక అధికారుల పాలనతో విముక్తి లభించింది. గత సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచులు వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీంతో ఎన్నికలు జరిగే వరకు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రాశపెట్టింది. జిల్లాలో మూడు విడతల జరిగిన పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొత్త పాలనకు పంచాయతీలు ముస్తాబయ్యాయి. కొత్త పంచాయతీలు కొలువుదీరిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోల ఆధ్వర్యంలో మొదటి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లాల కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వరకు చేరుకున్న బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి దండం ఆదర్శ గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పూలమాలవేసి శాలువాలతో సన్మానించారు.

# అధిష్టానం సహకరించకపోయిన ఒంటరిగా పోరాడిన కాషాయపు వీరుడు

- ప్రజల మనసును గెలుచుకున్న నాయకుడు
- సోమవారం కొలువుదీరిన పాలకవర్గం
- సర్పంచ్ గా పదవీ బాధ్యతలను చేపట్టిన ప్రధాని నరేంద్రుడి వారసుడు ఎలిగేటి తిరుపతి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( తెలంగాణ పత్రిక )డిసెంబర్, 22

పోతుగల్లు గ్రామంలో కమలం పువ్వు వికసించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో ఆ కాషాయపు వీరుడు ప్రజల మనసును గెలుచుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిజెపి కనుమరుగవుతున్న క్రమంలో..పోతుగల్లు గ్రామానికి చెందిన ఆ కమలం వీరుడు ఎలిగేటి తిరుపతి అధిష్టానం సహకరించక పోయినప్పటికీ, తాను నమ్మిన కాషాయ జెండాను ఒంటి చేత్తో పట్టుకొని సర్పంచ్ గా తాను, ఉప సర్పంచ్ గా




తాను బలపరిచిన రేణిగుంట్ల రవిని గెలిపించుకొని తన రాజకీయ చాణక్యాన్ని చాటారు. మండలంలో బిజెపి పార్టీ దీనస్థితిలో ఉండగా..తాను నమ్మిన సిద్ధాంతం కోసం..అధికార, ప్రతిపక్ష పార్టీల కుతంత్రాలను ఎండగడుతూ..కాషాయపు జెండా పరువును కాపాడిన ఎలిగేటి తిరుపతి మండలంలో చర్చనీయాంశంగా మారారు. పోతుగల్లు గ్రామంలో సర్పంచ్ తో పాటు 8 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగగా.. సర్పంచ్ మరియు రెండు వార్డు సభ్యులను మాత్రమే గెలుచుకున్న బిజెపికి ఉప సర్పంచ్ పదవి దక్కేలా అతి చిన్న వయసులోనే రాజకీయ వ్యూహాన్ని పన్ని ప్రత్యర్థి పార్టీల కుట్రలను చిత్తు చేశాడు. కాగా సోమవారం రోజున పోతుగల్లు గ్రామ పాలకవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేసి కొలువుదీరింది. సర్పంచ్ ఎలిగేటి తిరుపతి తన చాంబర్లో కూర్చుని పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పుర ప్రముఖులు, పెద్దలు ఆయనను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.
- 100 ఫీట్ల వెడల్పుతో యావర్ రోడ్డు ను కమర్షియల్ జోన్ గా మార్చడం జరిగింది.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 22

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కార్యాలయం లో కలిసి జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్డు విస్తరణ గురించి చర్చించడం జరిగింది.2001 ముందు 80 ఫీట్ల రహదారిగా యావర్ రోడ్డు ఉంది.యావర్ రోడ్డు మొదటి నుండి వ్యాపార సముదాయాలు కలిగి అతి తక్కువ నివాస ప్రాంతం కలిగి ఉన్నది.చాలా ప్రాంతం రెసిడెన్షియల్ పబ్లిక్, సెమీ పబ్లిక్ జోన్ గా ఉన్నది.అలాంటి దాన్ని 2021లో 100 ఫీట్ల రోడ్డుతో కమర్షియల్ జోన్ గా మార్చడం జరిగింది.రెసిడెన్షియల్ జోన్ గా మార్చడం వల్ల నేటి నిర్మాణాలు 100 ఫీట్ల వెడల్పుతో జరుగుతున్నాయి.గతంలో 30,50,80 ఫీట్లపై అనుమతి పొంది నిర్మించిన వాటిని తొలగించాలంటే వారికి నష్ట పరిహారం చెల్లించాల్సి




ఉంటుందని దీని కోసం రోడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీదేవికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జగిత్యాల పట్టణానికి రాష్ట్రంలోనే అత్యధికంగా 62.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, యావర్ రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చినందుకు గాను ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిందని,10 ఎకరాల్లో మినీ స్టేడియం,ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలం సమస్యగా మారిందని,ప్రజల సౌకర్యార్థం చల్గల్ వద్ద వాలంతరీ స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరగా స్పందించిన ముఖ్యమంత్రి సెక్రటరీ ఇరిగేషన్,కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అధికారి రాహుల్ బొజ్జతో మాట్లాడి స్థలం కేటాయించడానికి ఆదేశాలు ఇచ్చారు.ఇట్టి స్థలం విషయం లో గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి 204 కోట్లు మంజూరు ఇవ్వగా,135 కోట్ల తో హాస్పిటల్ బిల్డింగ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని భూమిపూజ కార్యక్రమానికి రావాలని కోరడం జరిగింది అని,జనవరి లో భూమిపూజ కార్యక్రమం ఉంటుందని,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీ కూడా తెలియ పరిచాను అన్నారు.యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రణవ్

- కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా యాభై కిలోల బియ్యం వితరణ



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( డిసెంబర్ 22 )

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం చంద్రమౌళిఇటీవల అనారోగ్యంతో మృతి మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యం లో మృతుని కుటుంబానికి పరామర్శించి యాభై కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు ఎన్నికలతో సంబంధం లేకుండా సాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మౌటం రాకేష్,బండి వంశీ, మౌటం చరణ్ మౌటం రాము, గోనెల రాజ్ కుమార్, మౌటం చరణ్,బైరి సుమంత్, మౌటంప్రశాంత్,మౌటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



ముధోల్: 22 డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రభీంద్ర ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు.శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం డిసెంబర్ 22 సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణితం పై వివిధ నమూనాలను,గణిత రహస్యాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముధోల్ ప్రభుత్వ కళాశాల లెక్చరర్ లో శ్రీనివాస్,ప్రసాద్ ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ వేలాది గణిత శాస్త్రంపై సూత్రాలను ప్రతిపాదించాడన్నారు.1729 అతని మ్యాజిక్ నెంబర్ ని కనుగొన్నాడని ప్రపంచ గణిత శాస్త్రజ్ఞులను అబ్బురపరిచిన మహా మేధావి అని కొనియాడారు. దీంతో దాదాపు 300కు పైన ప్రాజెక్టులను 400 విద్యార్థులు ప్రదర్శించారని తెలిపారు. దీంతో గణిత ఉపాధ్యాయులు జే.ప్రతాప్, గంగాధర్, రవి, నాగేష్,సంధ్య, మహానంద, సునీత, సంతోషిలను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొండి గౌరెల్లి నూతన గ్రామ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



యాచారం డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక ):

యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులను సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా జిపి సర్పంచ్ కొలం రమాదేవి మల్లారెడ్డి,ఉప సర్పంచ్ బడే కుమార్ తోపాటు వార్డు సభ్యులను గ్రామ స్పెషల్ ఆఫీసర్ లింగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్య నారాయణ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. తమను ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాలొన్నారు.

# బ్రేస్ట్ ఫీడింగ్ క్యాబిన్ను కలెక్టరేట్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,డిసెంబర్ 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం వారు తల్లులు పిల్లలకు పాలు ఇచ్చుటకై తయారు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ను కలెక్టరేట్ ఐ డి ఓ సిలో సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్యాబిన్ ను ప్రారంభించారు. ఇలాంటి క్యాబిలను ప్రతి బస్టాప్ లలో ట్రెస్ట్ ఫీడింగ్ క్యాబినస్ ఏర్పాటు చేయాలని, ఈ క్యాబిన్లు పిల్ల తల్లులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే చంటి బిడ్డ తల్లులకు రద్దీ ప్రాంతాలలో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఇలాంటి బెస్ట్ ఫీడింగ్ క్యాబిన్స్ పెట్టడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అదనపు డిఆర్డి డిఎ సూపర్వైజర్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది సఖి కేంద్రం సిబ్బంది ఐ సి డి ఎస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## నూతనా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 22)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామం లో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మండల ఏపీ రమేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. కానీపర్తి గ్రామ సర్పంచిగా కోడుగుటి చేరాలు, ఉప సర్పంచ్ గా జనగాని చారి బాబు వార్డు మెంబర్లుగా కొత్తూరు స్వరూప, కన్నబోయిన జగదీష్, సందెల యాదమ్మ ,దాసరి మానస, తూర్పాటి మౌనిక, బూజుగుండ్ల కల్పన, దాసరి రాజేందర్, ఇనుముల చంద్రమౌళి ఇసంపల్లి రాజు, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొత్తూరు ఇంద్రసేన, వెంకటస్వామి ,విజయ ప్రసాద్, మరియు రిటైర్డ్ ఎంపీడీవో తొగారి అన్నమయ్య, జి మొగిలి బాలరాజు, వీరస్వామి ,సంతోష్ గౌడ్, రామ్మోహన్, సన్నపు మొగిలయ్య, స్నేహ ఫౌండేషన్ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ డి.అంజయ్య



**దుబ్బాక, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):**

అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి డి.అంజయ్య సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను,మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని స్కావెంజర్లు, ఆయాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ గ్రామ సర్పంచ్ గా బొమ్మకంటి కల్పన కిరణ్ ప్రమాణ స్వీకారం.

**– సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానం**





**మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 22:(తెలంగాణ పత్రిక):-**

మాడుగులపల్లి మండలం బొమ్మకల్ సర్పంచ్‌గా బొమ్మకంటి కల్పన కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ రజిత మరియు వార్డు సభ్యులు పగిడిపల్లి నాగరాజు పందిరి అనుష, బొమ్మ కంటి వంశీ, రెడ్డపాక నాగేష్, ఎలిజాల రమేష్, ఎల్లమ్మ, గణపతి కవిత, సభ్యులకు ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యంగా బొమ్మకల్ గ్రామంలో మురికి కాలువ లు, పారిశుద్ధ్య వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది, వీధి దీపాలు లేక గ్రామ కార్యదర్శి పాలనలో నిధులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారు, ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనంతరం సర్పంచ్ కల్పన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వారి వెంట ఉండే ఆ సమస్యల పరిష్కారం చేస్తానని గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని వారు అన్నారు.

# సాంఘిక శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటు అభినందనీయం

**– ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, జిల్లా విద్యాధికారి, సిద్ధిపేట**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక):**





సాంఘిక శాస్త్రానికి ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, జిల్లాలో సాంఘిక శాస్త్ర ల్యాబ్ ను చూడటం ఇదే ప్రథమమని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు., దీనిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇటువంటి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. సిద్ధిపేట అర్బన్ మండలంలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రయోగశాలను సోమవారం ప్రారంభించారు. బక్రి చెప్యాల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మామిడి పూర్ణ చందర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డితో పాటు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిండ్ల లక్ష్మారెడ్డి, సాంఘిక శాస్త్ర రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోదూరు సుధాకర్, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రయోగశాల చాలా ఆకర్షణీయంగా అన్ని అంశాలతో విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రశంసించారు. సాంఘిక శాస్త్రానికి ప్రయోగశాలను అద్భుతంగా ఏర్పాటు చేశారని ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ రావులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**సాంఘిక శాస్త్ర ప్రయోగశాలలో పెట్టిన ప్రదర్శన అంశాలు**

సాంఘిక శాస్త్ర ప్రయోగశాలలో ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆత్మ లాంటి రాజ్యాంగ ప్రవేశికను ఏర్పాటు చేశారు. గ్లోబును ఆకర్షణీయం గా ఏర్పాటు చేశారు. విశ్వ చిత్రాన్ని, సౌర కుటుంబాన్ని, ఖనిజాలను, నేలలను, భౌతిక, పటాల తో పాటు ప్రపంచ, భారతదేశ, తెలంగాణ పటాలను ఏర్పాటు చేశారు.మానవ పరిణామ క్రమాన్ని తెలిపే చార్టు, ఎదురుగా ప్రాచీన మానవులు జీవించారని తెలిపే పాండవుల గుట్ట రాతి చిత్రాల చార్ట్, టెర్ర కోట వస్తువులు, మృన్మయ శిల్పాలు ప్రదర్శించారు. హల్దీ ఘాట్లో రాణా ప్రతాప్ సింగ్, అక్బర్ సేనకు మధ్య జరిగిన యుద్ధ చిత్రాలు, హల్దిగాట్ నుండి తెచ్చిన మట్టిని ప్రదర్శనలో పెట్టారు. ద్రవ్యానికి సంబంధించిన ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ద్రవ్యం పుట్టక పూర్వం స్థితి నుండి నేటి డిజిటల్ ద్రవ్యం వరకు పూర్తి వివరాలను, నాణాలను, కాగితపు ద్రవ్యాన్ని, బ్యాంకు ఓచర్లను అందుబాటులో ఉంచారు. వివిధ సందర్భాలలో ముద్రించిన ప్రత్యేక నాణాలు, విదేశీ కరెన్సీ, ఒక పైసా నుండి అన్ని రకాల నాణాలను, ద్రవ్య నోట్లను పొందుపరిచారు. విద్యార్థులు ప్రదర్శించేందుకు సామాజిక సాంస్కృతిక ప్రదర్శన బోర్డును ఏర్పాటు చేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల ను భాగస్వామ్యం చేయడం ప్రజాస్వామ్యంలో ఓటు విలువను తెలియజెప్పడం, ఓటు నమోదు కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి తెలిపారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం రాజక్కపేట గ్రామ నూతన పాలకవర్గం

**దుబ్బాక, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):**



దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ పాతకోటి పద్మ వెంకటేష్, ఉప సర్పంచ్ బాల్ రెడ్డి, వార్డు సభ్యులను సోమవారం రాజక్కపేట గ్రామపంచాయతీ లో మండల ఏపీఓ శ్యాంసుందర్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాతకోటి పద్మ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలన్నీ ప్రజల అందరి సహకారంతో పరిష్కరించుకుందామని, మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చేదిద్దుకుందా మన్నారు. గ్రామ ప్రజలు ఒకే కుటుంబం వలే కలిసిమెలిసి ఉండాలన్నారు. అనంతరం పాలకవర్గం కలిసి గ్రామంలో ఉన్న ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేగోడ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**వెల్దుర్తి మండల ప్రతినిధి,డిసెంబర్,22 (తెలంగాణ పత్రిక):**



మెదక్ జిల్లా రేగోడ్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు, నిర్వహణ విధానాలను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించేలా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం, పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్తి చోరీ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితులపై పూర్తి సమాచారాన్ని సేకరించాలని, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు భద్రతాభావం కలిగించేలా విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, బ్లూ కోట్స్, పెట్రో కార్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. సీసీ కెమెరాల పనితీరుపై ఎస్ఐను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పోలీస్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం తన దృష్టికి తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది పిల్లల చదువుల గురించి తెలుసుకొని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారి పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, డీసీర్బీ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్ఐ పోచయ్యతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైలెంట్ కాల్స్ పై కేంద్ర ప్రభుత్వం అడ్వైజరీ..!

**– ఏమిటీ ఈ సైలెంట్ కాల్ స్కామ్..?**
**– ఫోన్ ఎత్తిన తర్వాత ఏం జరుగుతుంది..?**
**– అనుమానాస్పద కాల్ వచ్చినప్పుడు ఏం చేయాలి...!**

**తెలంగాణ పత్రిక బ్యూరో, తెలంగాణ పత్రిక,డిసెంబర్ 22.**






మొబైల్ ఫోన్లకు తరచూ వస్తున్న సైలెంట్ కాల్స్ పై కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది.ఫోన్ మోగి లిఫ్ట్ చేసిన వెంటనే ఎదుటివైపు నుంచి ఎలాంటి మాటలూ లేకుండా కాల్ కట్ అవ్వడం,పూర్తిగా మౌనంగా ఉండడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ఏమిటీ ఈ సైలెంట్ కాల్ స్కామ్..?**

టెలికమ్యూనికేషన్ శాఖ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను షేర్ చేస్తూ,అపరిచిత నంబర్ల నుండి వచ్చే నిశ్శబ్ద కాల్స్ కేవలం నెట్‌వర్క్ లోపం కాదని,ఇది స్కామర్ల ముందస్తు ప్రణాళిక అని వివరించింది.సైబర్ నేరగాళ్లు మీ నంబర్ యాక్టివ్‌గా ఉందో లేదో తెలుసుకోవడానికి ఇలాంటి కాల్స్ చేస్తారు.మీరు ఫోన్ ఎత్తినప్పుడు,మీరు ఎంత సమయంలో స్పందిస్తున్నారు, మీ వాయిస్ ఎలా ఉంది,మీ వెనుక వాతావరణం ( బ్యాక్ గ్రౌండ్ వాయిస్) ఎలా ఉంది అనే విషయాలను వారు నోట్ చేసుకుంటారు.తద్వారా మీ ప్రొఫైల్‌ను సిద్ధం చేసి,వారి టార్గెట్ లిస్ట్ లో మీ నంబర్‌ను చేరుస్తారు.

**ఫోన్ ఎత్తిన తర్వాత ఏం జరుగుతుంది..?**

మీ నంబర్ యాక్టివ్‌గా ఉందని స్కామర్లకు నిర్ధారణ అయిన తర్వాత అసలు ఆట మొదలవుతుంది.కొన్ని రోజుల తర్వాత మీకు రకరకాల నంబర్ల నుండి కాల్స్, మెసేజ్‌లు వస్తాయి.మీ బ్యాంక్ అకౌంట్,క్రెడిట్ కార్డ్ బ్లాక్ అయ్యిందని భయపెట్టడం, తాము పోలీసులమని,బ్యాంక్ అధికారులమని చెప్పి మిమ్మల్ని మోసం చేయడం ప్రారంభిస్తారు.

**అనుమానాస్పద కాల్ వచ్చినప్పుడు ఏం చేయాలి...!**

అనుమానాస్పద సైలెంట్ కాల్ వచ్చినప్పుడు దానిని వెంటనే బ్లాక్ చేయండి.మీ టెలికాం ఆపరేటర్‌కు ఫిర్యాదు చేయండి.అవసరమైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వండి. డూ నాట్ డిస్టర్బ్ (డి ఎన్ డి)సేవను యాక్టివేట్ చేసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి కాల్స్ పై ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించినప్పుడే సైలెంట్ కాల్స్ ద్వారా జరిగే మోసాలకు చెక్ పెట్టవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.అనుమానం కలిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం

-గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా
-గ్రామ అభివృద్ధి కోసం ఐక్యమత్యంగా పని చేద్దాం.
-గ్రామ సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్

అనంతగిరి : డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక)





గ్రామ సర్పంచిగా సోమవారం బొజ్జగూడెం తండా బిఆర్ఎస్ పార్టీ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ గ్రామపంచాయతీ నందు ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పాటు వార్డ్ మెంబర్స్ లు ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచి మరియు వార్డ్ మెంబర్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో గణితశాస్త్రం కీలకమైంది

– గణిత ప్రొఫెసర్ మల్లారెడ్డి
– ఎం జె పి లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

ఆత్మకూరు: డిసెంబర్ 22, (తెలంగాణ పత్రిక):





ప్రపంచవ్యాప్తంగా ప్రతి వ్యక్తి జీవితంలో నిత్య కృత్యమైనది గణిత శాస్త్రం అని గణిత ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవమును చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయు మ్యాథ్స్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ప్రదర్శనలో భాగంగా ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానం ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం చాలా ముఖ్యమైనది తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంచుతుందని, జీవితాన్ని క్రమబద్ధీకరిస్తుందని అన్నారు. ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి గణిత ప్రాజెక్టులను తయారు చేశారు. దీనివల్ల జ్ఞానం మరింత మెరుగు పడుతుందన్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర పరిజ్ఞానం, మెలుకువలు నేర్చుకున్నారు. గణితం సబ్జెక్టు అంటే భయం పోతుందన్నారు. విద్యార్థులందరూ 20 గుణింతాల వరకు నేర్చుకున్నారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అనిత, జ్యోతి, అనూషలు విద్యార్థులకు తొందరగా సమస్య పరిష్కారం కోసం గణితశాస్త్రం వెలుకువలు నేర్పించారు. విద్యార్థులు కూడా ఎంతో శ్రద్ధతో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా రిటైర్డ్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు పై ఫిర్యాదు

రంగారెడ్డి డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక):-





రంగారెడ్డి జిల్లా,వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి హస్తినాపురంలో గల అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు మార్పిడి పై అక్రమాలు జరిగాయని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా డాక్టర్ దేవేందర్ ఫిర్యాదు చేశారు.జిల్లా రిటైర్డ్ వెంకటేశ్వర్లు గత సంవత్సరం పలు అక్రమాలకు పాల్పడ్డట్లు సాక్షాదారాలతో కలెక్టర్ కార్యాలయంలో అందించారు.వైద్య చట్టాలకు పూర్తి విరుద్ధంగా హాస్పిటల్ పై పలు కేసులు ఉండగానే పేరు మార్పిడి చేశారని మాజీ డిఎంహెచ్వో జిల్లా వైద్యాధికారి డెమో శ్రీనివాస్ పై ఫిర్యాదులు చేశారు.నల్గొండ జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలు నిర్వహిస్తున్న ఓ డాక్టర్ హస్తినాపురంలోని 6 హాస్పిటల్ కి మెడికల్ డైరెక్టర్గా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఫిర్యాదుల పేర్కొన్నారు.గతంలో అరుణ హాస్పిటల్ కి మెడికల్ డైరెక్టర్గా డాక్టర్ దేవేందర్ పనిచేశారు.హాస్పిటల్ పేరు మార్పిడి తర్వాత తాత్కాలిక అనుమతులు లేకుండానే నేరుగా శాశ్వత అనుమతులు మంజూరు చేశారని ఆరోపించారు.అర్హత లేని వైద్యులు వైద్యం అందించడం ద్వారా పలువురు మృతి చెందారని దీనిపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయినట్లు సాక్షాదారాలు అందించారు.సమాజంలో ఇలాంటి వైద్యులు చాలా ప్రమాదకరమని వెంటనే అరికట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత ఆరుష్ హాస్పిటల్ కి అంతస్తులో రిహాబిటేషన్ నిర్వహణకై అనుమతులు పొందడానికి ప్రయత్నిస్తున్నారని దానికి అనుమతులు ఇస్తే మరింతమంది చావుకు కారణమైనట్టే అని తెలిపారు.వెంటనే ఆరుష్ హాస్పిటల్ పేరు మార్పిడి పై,రిజిస్ట్రేషన్ తీరుపై ఎంక్వయిరీ చేసి రిటైర్డ్ డిఎంహెచ్వో,ప్రస్తుత డెమో శ్రీనివాస్ పై కఠిన చర్యలకు ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదులో డాక్టర్ దేవేందర్ పేర్కొన్నారు.

# ప్రమాణ స్వీకారం... తొలి అభివృద్ధి పని

– బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య

ముధోల్:22డిసెంబర్(తెలంగాణ పత్రిక)



పంచాయతీ ఎన్నికల్లో తనను ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించడంతో ప్రమాణ స్వీకారం రోజే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో బోరు మోటర్ వేయించడం జరిగిందని బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య తెలిపారు. సోమవారం మండలంలోని బోరిగాం గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరస్తానని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సవిత, వార్డ్ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూరాల గ్రామంలో నూతన సర్పంచిగా గుడిసె నడిపి నరసింహులు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 22



ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో సోమవారం రెండో విడత ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన గుడిసె నడిపి నరసింహులు ఎంపీడీవో శ్రీపాదు సమక్షంలో ఆయనను ప్రమాణ స్వీకారం చేయించారు వారితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పరమేష్ టౌన్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గాలి పంపు శీను పాపారాయుడు బైని వెంకటస్వామి వేణు చెప్పుల కొండన్న వారితోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏనుగు మహేష్ తండ్రి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి అనుచరులు



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఎదులాపురం మున్సిపాలిటీ కరుణ గిరికి చెందిన ఏనుగు మహేష్ తండ్రి దశదిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి . అనుచరులు ఈ సందర్భంగా మృతునికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, టెలికాం డైరెక్టర్ భూమిని కృష్ణ, మరో టెలికాం డైరెక్టర్ ఇమామ్ భాయ్, మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు, రమేష్ ప్రసాద్, కరాటే వేణు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మృతునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ దశదిన కార్యక్రమం గంభీర వాతావరణంలో నిర్వహించబడగా, ప్రజాప్రతినిధులు, నాయకులు సంఘీభావం తెలపడం విశేషంగా నిలిచింది.

# పదవీ బాధ్యతలు చేపట్టిన పెద్దతండ సర్పంచ్ గుగులోతు రాధ

దేవరుప్పుల, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):



మండలంలోని పడమటి తండా(పెద్ద తండా) గ్రామ సర్పంచ్ గుగులోతు రాధ సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ రాధ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం రాధ సర్పంచ్ కుర్చీలో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా రాధా కోక్యా నాయక్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించు కోవడం కోసం, అదేవిధంగా గ్రామంలో రైతుల ధాన్యం విక్రయించుకోవడం కోసం 25 గుంటలు భూమిని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.

# బూరుగుపల్లి లో జాతీయ గణిత శాస్త్ర వేడుకలు





భీమారం, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక:

భీమారం మండలం బురుగుపల్లి గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గణిత శాస్త్రం పైన విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.ఆటలు పాటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎల్ ఐ సి అడ్వైజర్ ఎం ఆర్ డి టి రేషవేణి శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని అవి సాధించే విధంగా తమ ప్రణాళికలు తయారుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రైనింగ్‌లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి

–జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జూనియర్ సివిల్ జడ్జి



వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,22 (తెలంగాణ పత్రిక):

సోమవారం అల్లాదుర్గ్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి పాటోళ్ల తేజశ్రీ గారు ట్రైనింగ్‌లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేశారు.

# ఎల్లికట్ట సర్పంచ్ గా సుమిత్ర భీమయ్య ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)

కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బలపరిచిన సర్పంచ్ గా సుమిత్ర భీమయ్య భారీ మెజార్టీతో విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థిపై 500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు,సర్పంచ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సుమిత్ర మాట్లాడుతూ ఎల్లికట్ట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ సుమిత్ర భీమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

## శివాని కి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి



చందూరు/నల్గొండ డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలెక్టర్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో కలిసి రాసాల శివాని పరిస్థితి పై వివరించడం జరిగింది. నల్గొండ జిల్లా చండూరు మండలం జోగిగూడెం గ్రామానికి చెందిన రాసాల శివాని నాలుగు రోజుల క్రితం తేదీ 10.12.2025 శుక్రవారం రోజున ఉదయం 5.40 నిమిషాలకు సాంఘిక సంక్షేమ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల చర్లపల్లి కళాశాలలో బిఎస్సి ఫైనల్ ఇయర్ చదువుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయముపై కలెక్టర్ ఇలా త్రిపాఠీ ని కలవగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ హాస్పిటల్ కి సంబంధించిన పూర్తి ఖర్చులు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటాం...అని వెంటనే డి ఎం హ్యాండ్ హెచ్ ఓ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కేసు పై ఉన్నటువంటి అనుమానాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని సంబంధిత పోలీస్ శాఖకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ కేసును పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి అదనపు కలెక్టర్ రాజకుమార్ ని ,డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు సగర ని ప్రత్యేకంగా నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నల్గొండ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర, జిల్లా మాజీ కోశాధికారి నేర్లకంటి దయాసాగర్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగురి కరుణాకర్ సగర, మాజీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కంచర్ల అంజయ్య సగర.. జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి సుధాకర్ సగర,పెండెం వెంకటేష్ సగర,ఉంగరాల నరసింహ సగర, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నానాజీపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మైలారం సురేఖ రాజు

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబరు 22 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన మైలారం సురేఖ రాజు సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని బమ్ము చేయకుండా న్యాయ పరిపాలన అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ లను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ నల్లబెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మెజార్టీతో గెలిచిన నాగెల్లి జ్యోతి ప్రకాష్ సర్పంచ్ ఉపసర్పంచ్ గుమ్మడి వేణు వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు ఆనంతరం పాలక మండలి సభ్యులను అభినందించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పాక్స్ ఛైర్మెన్, మండల నాయకులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి,గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

- పద్మశాలి గడ్డ, నరేంద్ల గడ్డ గ్రామ నూతన పాలకవర్గం.

దుబ్బాక, డిసెంబర్22(తెలంగాణ పత్రిక):



దుబ్బాక మండలం పద్మశాలి గడ్డ, నరేండ్ల గడ్డ సర్పంచ్ గా పోతుగంటి అంజయ్య, ఉప సర్పంచ్ గా ఎమ్మ స్వప్న బల్ నర్సింలు, వార్డు సభ్యులను సోమవారం అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కృష్ణ గౌడ్ సంచలన నిర్ణయం: గౌరవ వేతనం గ్రామ అభివృద్ధికి విరాళం

సంగారెడ్డి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీపూర్ గ్రామ నూతన సర్పంచ్ షాపురం కృష్ణ గౌడ్ సర్పంచ్ గా అభినందన సభలో అందరి ముందు తన వైదేళ్ల గౌరవ వేతనాన్ని గ్రామ అభివృద్ధికి విరాళంగా ప్రకటించారు. సర్పంచ్ గా గెలవడం కాదు నా యొక్క బాధ్యత నేను చేసే పనులన్నీ ఊరుకో బాగుపడేలా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం నాకు వచ్చి నిధులను గ్రామ మినరల్ వాటర్ ప్లాంట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన రోడ్ల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా అర్థగా ఉంటుందని తెలియజేశారు.

## మొట్లపల్లి గ్రామ నూతన పాలకవర్గం ప్రమాణ స్వికారం

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (డిసెంబర్, 22)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్ల పల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులను సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి. ఉప సర్పంచ్ ఆళ్ల ముత్యంరెడ్డి. వార్డు సభ్యులను గ్రామ స్పెషల్ ఆఫీసర్ లింగాల కుమారస్వామి.,గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత. వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. తమను ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. గ్రామ ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి‘ విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

-కుంటను కొందరు బడా నాయకుల అండతో మళ్ళీ కబ్జా
-ప్రభుత్వ భూమి పై కబ్జా దారుల కండ్లు
-తహశీల్దార్ సానుకూలంగా స్పందించి ఏడి తో మళ్ళీ రిసర్వే

నార్సింగి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలో శేరిపల్లి వెళ్లే రహదారిలో 624 లో 5 ఎకరాల 14 గుంటలు కబ్జాకు గురవుతున్న బర్రెంకల కుంటను కాపాడాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రం అందేశారు. అనంతరం బీజేపీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం లింగా రెడ్డి,మండల అధ్యక్షుడు మీడియా తో మాట్లాడారు. నార్సింగి సర్వే నం.624 లో 5.14 ఎకరాల బర్రెంకల కుంట భూమి అని అది రెవెన్యూ రికార్డులలో కూడా ఉందని వార్తా పత్రికలలో ప్రచురితమైన వార్తా కథనాల ద్వారా తెలుసుకున్నామని అన్నారు. గతంలో ప్రచురితమైన వార్తా కథనాల పై స్పందించిన అప్పటి తహసీల్దార్ షేక్ కరీం స్పందించి సదరు భూమి పై ఇరిగేషన్ శాఖ వారితో పాటు సర్వే నిర్వహించి హద్దులను కూడా ఏర్పాటు చేశారని వార్తా కథనాల ద్వారా తెలిసిందని తెలిపారు. హద్దులు ఏర్పాటు చేసినా ఆ కుంటను కొందరు బడా నాయకుల అండతో మళ్ళీ కబ్జా చేస్తున్నట్లు తెలిసి తహశీల్దార్ గ్రేస్ బాయి కి ఆ భూమిని కబ్జా కోరుల నుంచి కాపాడాలని వినతిపత్రాన్ని అందజేశామని అన్నారు. ఈ వినతి పత్రం ప్రతులను తూప్రాన్ ఆర్డీఓ,అదనపు కలెక్టర్,కలెక్టర్,ప్రజా భవన్ కు కూడా పంపుతున్నట్లు తెలిపారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని



ఏడి తో మళ్ళీ సర్వే నిర్వహించి పై అధికారులకు నివేదిక పంపి బర్రెంకల కుంట రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మైలారం నరసింహులు,మాజీ వార్డు సభ్యుడు నరేష్,నాయకులు గురు పాదం,రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో కొలువు తీరిన పంచాయతీ నూతన పాలకవర్గం

- గ్రామ ప్రత్యేక అధికారులచే ప్రమాణ స్వీకారం

ఆత్మకూర్: డిసెంబర్ 22, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు వార్డు సభ్యుల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ వార్డు సభ్యులచే సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 14 గ్రామాలలో నూతన పాలకవర్గం తో ఆయా గ్రామాల్లోని గ్రామ ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ ఆత్మకూర్ మండలంలోని,16 గ్రామపంచాయతీలకు మూడవ విడత డిసెంబర్ 17వ తేదీన నిర్వహించిన ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచుల వార్డు సభ్యుల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ వార్డు సభ్యులచే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ



సర్పంచ్ వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాగా 14 గ్రామపంచాయతీలలో నూతన సర్పంచుల గా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకతీతంగా ముందుకు సాగి గ్రామాలను అభివృద్ధి పరుస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. కటాక్షపూర్ గ్రామ సర్పంచిగా సయ్యద్ షబానా - గఫూర్,హౌస్ బూజుర్గ్ సయ్యద్ మౌల,నీరుకుల్ల తడక నీరజ, పెంచికలపేట మందపల్లి మరియా ప్రసాద్, కామారం తోట లక్ష్మి కుమారస్వామి,పెద్దాపూర్ ఎలకటి రవి, చౌళ్లపల్లి



హైరే రాజేశ్వరరావు, అక్కంపేట ముద్దం సాంబయ్య, నాగయ్య పల్లె గుండాల క్రాంతి, అగ్రంపాడు గంగుల మహేందర్, తిరుమలగిరి బూర దేవేంద్ర రాజేందర్,గూడెప్పాడ్ పరికి రమేష్ బాబు, కొత్తగట్టు సవ్వడి శ్రీజ, మల్కపేట బుస్స పద్మ , సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఆత్మకూరు గ్రామపంచాయతీలో వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 22

నెమ్మికల్ దండు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీష్ రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించిన జగదీష్ రెడ్డి. తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శంగా చేసిన ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నాడు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నాం. కేసిఆర్ హాయంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధిని సాధించుకున్నాం. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే అని అన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైంది. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నాం వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటిసమస్య తీర్చినం,గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నాం అని గుర్తు చేశారు. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయి అని తెలిపారు. ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు ఉప సర్పంచులు



వార్డు మెంబర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలి అని కోరారు.

## అబ్బాపూర్ గ్రామపంచాయితీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

-ప్రమాణ స్వీకారానికి హాజరైన గొల్లపల్లి మండల మున్నూరుకాపు, అబ్బాపూర్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 22

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలు గ్రామంలోని ప్రతి ఒక్కరికి అందేలా తమ వంతు తోడ్పాటు అందిస్తామని,నిధులు గ్రామ అభివృద్ధికి ఉపయోగపడేలా కృషి చేస్తామని తెలిపారు.



## తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రామవత్ రాజు బెల్లల్ సర్పంచ్

-ఈరోజు ప్రమాణ స్వీకారం. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో ర్యాలీ తీయడం.

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. డిసెంబర్. 22.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బె ల్లాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రామవతురాజు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు. తన గ్రామ ప్రజల మధ్య రామవతు రాజు అనే నేను బే ల్లల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను ఈరోజు నుండి తమ విధి నిర్వహణ. తప్పకుండా పాటిస్తా అని రామావత్ రాజు ప్రభుత్వ అధికారుల మరియు గ్రామ ప్రజల మధ్య ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం లొ తనతో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ ప్రమాణం చేయడం జరిగింది ఈరోజు నుండి తన గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడంలో తన వంతు బాధ్యత వహిస్తానని సర్పంచ్ రామావత్ రాజు చెప్పడం జరిగింది అనంతరం తమా గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది



బే ల్లల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప సర్పంచ్ గా గెలిచిన అన్నపూర్ణ నీలకంఠ గౌడ్ వారు కూడా ర్యాలీ తీయడం జరిగింది అయితే రెండు పార్టీల వ్యక్తులు ర్యాలీ తీయడంతో ప్రజల్లో ఏదైనా గొడవ సమస్య రావచ్చని ముందుగా మీడియా వారికి మరియు పోలీస్ శాఖ వారికి ఈ విషయం తెలియడంతో అక్కడికెళ్ళి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరిశీలించడం జరిగింది. అటు సర్పంచ్ అభ్యర్థి రామావత్ రాజు ర్యాలీ మరి ఉప సర్పంచ్ అన్నపూర్ణా ర్యాలీ ప్రశాంతంగా ముగించడంతో గ్రాములో ఎటువంటి సమస్య రాలేదు




## కాకతీయ ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్తోంది - డైరెక్టర్ రజనీకాంత్










విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 22, తెలంగాణ పత్రిక

భారతదేశ గొప్ప గణితజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా "అకాడమిక్ మహోత్సవం" నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవంలో భాగంగా విద్యార్థుల మేధస్సు, నైపుణ్యాలను పెంపొందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నోత్తరాల వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ శ్రీమతి విజయలక్ష్మి డైరెక్టర్ రజనీకాంత్, రామోజీరావు, రాజా తేజస్విని హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ కాకతీయ విద్యాసంస్థలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. జాతీయస్థాయి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి సంవత్సరం నిర్వహించే క్రీడోత్సవాలతో పాటు అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన సిలబస్ ఆధారంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక ఐఐటి సిలబస్ ఆధారంగా గణిత ప్రతిభను పరీక్షించేందుకు మ్యాథ్స్ రత్న, భాషా నైపుణ్యాలను వెలికితీయడానికి స్పెలతాన్, విద్యార్థులు తమ ఆలోచనలను క్రమబద్ధంగా వ్యక్తపరచేందుకు టెడ్ కాకతీయ, అన్ని సబ్జెక్టుల్లో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు క్విజతాన్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. నిజామాబాద్ పట్టణంలో తొలిసారిగా ఈ తరహా అకాడమిక్ మహోత్సవం నిర్వహించడం గర్వకారణమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సుభాష్ నగర్ క్యాంపస్ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న లెక్చరర్లు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల వివిధ ప్రిన్సిపాల్స్, నాన్ అకాడమిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు.

## నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం

జుక్కల్‌నియోజకవర్గం/డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

సోమవారం నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని బంజేపల్లి, గోర్గల్, మహమ్మద్‌నగర్, బుర్గుల్, సుల్తాన్‌నగర్, వడ్డేపల్లి, మాగి, అచ్చంపేట్ గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. బంజేపల్లి గ్రామానికి ఏలే సుగుణమ్మ, గోర్గల్‌కు పట్లోళ్ల లక్ష్మి, మహమ్మద్‌నగర్‌కు దపేదర్ బాలమని, బుర్గుల్‌కు గజ్జెల జీవన్, సుల్తాన్‌నగర్‌కు వడ్ల బ్రహ్మం, వడ్డేపల్లికి బొజ్జ అంజయ్య, మాగికి గుర్రపు సుమిత్ర, అచ్చంపేట్‌కు సంకు లక్ష్మయ్య సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారదర్శక పాలనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.



## మూలమల్ల గ్రామములో నూతన గ్రామ సర్పంచ్ గా రంగారెడ్డి కి ప్రమాణస్వీకారం




వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 22

ఆత్మకూర్ మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో రెండో విడత ఎన్నికల్లో భాగంగా ఎన్నికైన జూరాల రంగారెడ్డిని నూతన గ్రామ సర్పంచ్ గా గ్రామ కార్యదర్శి జైపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆయనకు బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ ఆరేపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మం రామకృష్ణ వేణు రెడ్డి షరీఫ్ లతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎస్సై సురేష్ రెడ్డి తో పాటు కర్ల రాజేష్ మృతి పట్ల ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేయాలని డిమాండ్

చిలుకూరు డిసెంబర్ 22: ( తెలంగాణ పత్రిక )



మండల కేంద్రం లో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగలు దీక్షలో పాల్గొని మాట్లాడుతూ, కర్ల రాజేష మృతికి కారకులైన ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి శాఖ పరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, మృతి పట్ల ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి, కర్ల రాజేష్ మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతిరెడ్డి స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాజేష్ మూర్తి పట్ల మౌనం విడాలని డిమాండ్ చేసినారు కర్ల రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలని కోరుతున్నాము రిలే దీక్షలతో ప్రారంభమైన ఈ కార్యక్రమాలు ఈ దీక్షలతోనే ఆగవని ఇవి మరింత విస్తరించి మహోద్యమంగా మొదలు కావడం తథ్యమని అందులో భాగంగా గ్రామ గ్రామంలో కర్ల రాజేశ్వరి మృతి పట్ల సంతాప సభలు నిర్వహిస్తామని కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అదేవిధంగా రాజేష్ మృతి పట్ల ప్రమయేమున్న ప్రతి ఒక్కరికి శిక్ష పడేంత వరకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేసినారు, ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మేరీగ రామారావు మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శీను మాదిగ మండల నాయకులు కందుకూరి లచ్చయ్య, బొడ్డు పల్లి కాషాయ్య మాదిగ, నెలమర్రి చందు మాదిగ, ముదిగొండ అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పయ్యపెల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



కొడిమ్యాల డిసెంబర్ 22. తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కోడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈరోజు అధికారికంగా ప్రమాణ స్వీకారం.కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల రాజేష్ యాదవ్, ఉపసర్పంచ్ సంగ అరవింద్తో పాటు వార్డు సభ్యులు పాల్గొని తమ పదవులకు ప్రమాణం చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం సర్పంచ్ ల్యాగల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.తిప్పయ్యపెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషితో పని చేస్తామని స్పష్టం చేశారు.మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ం

## కొలువుదీరిన మార్చాల గ్రామపంచాయతీ పాలకవర్గం

-సర్పంచ్ గా తలసాని కృష్ణారెడ్డి,
-ఉప సర్పంచ్ గా మహమ్మద్ నిజామోద్దీన్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)

కల్వకుర్తి మండలం మార్చాల మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తలసాని కృష్ణారెడ్డి 257 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మాచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా అధికారులు గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మహమ్మద్ నిజామోద్దీన్ వార్డు సభ్యులు తో ప్రమాణం చేయించారు. సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్చాల గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ నిజామోద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను అధికారులు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

## బేతవోలు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



చిలుకూరు డిసెంబర్22: ( తెలంగాణ పత్రిక )

జాతీయ గణిత దినోత్సవాన్ని జడ్పీహెచ్ఎస్ బేతవోలులో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన చిలుకూరు మండల విద్యాధికారి మాట్లాడుతూ, శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించి ఆయన పేదరికం నుండి ఉన్నత స్థానానికి ఏవిధంగా ఏదిగింది పిల్లలకు వివరించారు. మీరు కూడా రామానుజన్ అడుగుజాడల్లో నడిచి అంతటి గొప్పవారుగా ఎదగాలని పిల్లలను కోరినారు.ఈ సందర్భంగా పాఠశాలలో గణితమునకు సంబంధించిన ముగ్గుల పోటీ,క్విజ్ చార్టుల ప్రదర్శనలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు చందా శ్రీనివాసరావు,గణిత ఉపాధ్యాయులు వీరబాబు,కల్పన ,మైసయ్య ఇతర ఉపాధ్యాయులు శౌరి,ఉపేందర్, వెంకన్న,నరసింహారావు పాల్గొన్నారు.

# ముత్యంపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



కొడిమ్యాల డిసెంబర్ 22. తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈరోజు అధికారికంగా ప్రమాణ స్వీకారం.కార్యక్రమంలో సర్పంచ్ అది రెడ్డి తో పాటు,ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొని తమ పదవులకు ప్రమాణం చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం కొండగట్టు గిరి ప్రదక్షిణ నిర్వాహన అర్చకులు సురేష్ ఆత్మారం ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం సర్పంచ్ దారం ఆది రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ముత్యంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషితో పని చేస్తామని స్పష్టం చేశారు.మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన పాలకవర్గం మంచి పేరు తెచ్చుకోవాలి

## ఏఐసీసీ సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

-విద్యార్థులకు సైకిళ్ళు ఉచితంగా అందజేసిన నూతన సర్పంచ్





తెలంగాణ పత్రిక ,సూర్యాపేట డిసెంబర్ 22లి

పిన్నాయి పాలెం గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని గ్రామంలో అభివృద్ధిని పరుగులు పెట్టాలని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తీర్చుకొని గ్రామాన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామానికి అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తూ పాలకమండలి గ్రామ ప్రజలకు ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామ నూతన సర్పంచి విద్యార్థులకు అందజేసిన సైకిల్లను ప్రారంభించి విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్యామ్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# గణపవరం గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం బల్లూరి స్నేహ దుర్గయ్య

-మహనీయుల అడుగుజాడల్లో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
-గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుగా
-గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

కోదాడ: డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక)

మహనీయుల ఆశయాలతో ముందుకు సాగుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని గ్రామ ప్రజలంతా పండగలా మేళ్ల తాళాలు, భాజాభజంత్రీలతో పూజారి ఆశీర్వవచనాలతో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ముందుగా బుద్ధుని జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసినారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మానోత్సవ సభలో సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులు, మేధావులు, పెద్దలు, పాలకమండలి తో కలిసి గ్రామంలో సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను



తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. నా మీద నమ్మకంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పదవ తరగతి బ్యాచ్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతంలో మాక్ ఎక్సర్సైజ్






-పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
-వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో వరదలు సంభవిస్తే తీసుకునే చర్యలపై మాక్ డ్రిల్
-వరద ముంపులో చిక్కుకున్న ప్రజలు, పశు సంపదను కాపాడిన సహాయక బృందాలు
-సహాయక చర్యలను పరిశీలించిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఇతర అధికారులు

వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) జారీ చేసిన ఆదేశాల మేరక వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ఒకే సారి వర్షాలు,వరదలు లాంటి విపత్తులు సంభవించిన జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయంతో నిర్వహించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను సోమవారం వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగ కాలనీలలో ఏకకాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండిపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం, కాలనీలు నీటమునగడం వంటి విపత్తు పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది. ముఖ్యంగా చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగా కాలనీ తదితర ప్రాంతాలలో వరద పరిస్థితులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్యలను ప్రత్యక్షంగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డ్రిల్ సాధారణ పరిశీలకులు గద్వాల డీఎఫ్ఓ అశోక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి అంకిత్, ఏసీపీ శుభం, వరంగల్ ఆర్డీవో సుమా, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, తో పాటు సహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవేక్షించారు వర్షాల వలన వరదలు సంభవించి చెరువు నిండి నీటి ప్రవాహం లో చిక్కుకున్న పశువులను, నీటిలో మునిగి కొట్టుకు పోతున్న వ్యక్తిని,నీటి లో చిక్కుకు పోయిన వ్యక్తులను రక్షించేందుకు సహాయక చర్యల్లో అగ్నిమాపక శాఖ నుండి 35 మంది, పోలీస్ శాఖ నుండి 35 మంది, ఎస్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది 12 మంది, ఆపదమిత్ర వాలంటీర్లు 30 మంది, ఇతర శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో రక్షణ సహాయక చర్యలు మాక్ డ్రిల్ చేపట్టారు. కలెక్టర్ మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి నిర్వహించారు. వరద నీటితో ముంపునకు గురైన నవయుగ కాలనీలోని ఇళ్ల నుండి ప్రజలను ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలు రోప్ తాళ్లు, బోట్లు, స్ట్రెచర్ల సహాయంతో మహిళలు చిన్నారులు వృద్ధులను రెస్క్యూ బృందాలు కాపాడాయి. వరదల్లో చిక్కుకున్న వారిని సహాయక బృందాలు



అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను సాగించారు. వరద నీటిలో ముంపునకు గురైన బాధితులు ఇళ్లపైకి చేరగా వారికి ఆహార ప్యాకెట్లతోపాటు నీళ్ల సీసాలను డ్రోన్ల సహాయంతో అందించారు. వరద నీటిలో చిక్కుకున్న ఒక్కొక్క ఇంటికి రెస్క్యూ బృందాలు చేరుకొని వారికి ధైర్యం చెబుతూ సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. వరదల్లో నీట మునిగిన ఇండ్లలో ని ప్రజలకు డ్రోన్ల సహాయంతో మంచినీటి బాటిల్స్, మందులు, నిత్యావసరాలు అందించారు.వరద ముంపు నుండి బయటికి తీసుకు వచ్చిన ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. లైఫ్ బోట్, లైఫ్ జాకెట్, స్ట్రెచర్, రోప్ తాళ్ల సహాయంతో సహాయక చర్యలను రెస్క్యూ బృందాలు సాగించారు. చిన్న వడ్డేపల్లి చెరువు వరద నీటిలో కొట్టుకుపోతున్న వారిని లైఫ్ బోటుతో రెస్క్యూ బృందం సభ్యులు కాపాడారు. బాధితులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్య సహాయం కోసం సమీపంలోని దేశాయిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనంలో తరలించారు. అదేవిధంగా వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న పశుసంపదను రెస్క్యూ బృందాలు రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. వరదలు వరద ప్రవాహంలో చిక్కుకున్న బాధితులను వాహనాల్లో పునరావాస కేంద్రాలకు, ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు. బాధితులను పునరావాస కేంద్రానికి భోజనం, తాగునీరు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. పునరావాస కేంద్రంలో కాలనీ ప్రజల కోసం బెడ్స్, బ్లాంకెట్స్, తదితర నిత్యావసరాల సౌకర్యాలను కల్పించారు.

**మాక్ ఎక్సర్సైజ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,**

నవయుగ కాలనీ, చిన్న వడ్డేపల్లి ప్రాంతం వద్ద రెస్క్యూ బృందాలు చేపట్టిన మాక్ ఎక్సర్సైజును వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి క్షేత్రస్థాయిలో అక్కడే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. రెస్క్యూ బృందాలు, వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రం, రిఫరల్ ఆసుపత్రి, పునరావాస కేంద్రంలో సురక్షితంగా తరలించిన వరద ముంపు ప్రాంతాల ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, భోజనం వసతులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి మాక్ ఎక్సర్సైజ్ గురించి ఉన్నతాధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ నష్టం జరగొద్దని అన్నారు. విపత్తుల సమయంలో అత్యవసరమైతేనే బయటికి రావాలన్నారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే నగర ప్రజలు సాధ్యమైనంత వరకు స్వయంగా సహాయ కార్యక్రమలు చేపట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, విద్యుత్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజిఎం సూపరింటెండెంట్ హరీష్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కమీషనర్లు సమ్మయ్య, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ రెడ్డి, తహసిల్దార్లు శ్రీకాంత్ మహమ్మద్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన గ్రామ ప్రథమ పౌరుల ప్రమాణ స్వీకరణ మహోత్సవం!

-అనబడే నేను!.... శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన నిజమైన విధేయతగా కలిగి ఉంటాం!
-గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత క్రియాశీలకమైనది!....
-మౌలిక వసతులు అభివృద్ధి,.... త్రాగునీటి సరఫరా!,.... విద్య వైద్య సేవలు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి!.... గ్రామీణ ప్రజలకు నూతన సృష్టి!
-ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలి!..... వారి అభివృద్ధికి సహకరించాలి!
-ఎన్నికలలో ఎవరు గెలిచిందన్నది ముఖ్యం కాదు!.... వారు చేసే అభివృద్ధి కార్యక్రమాలే
రాజకీయాలకు దిశా నిర్దేశాలు!
-గ్రామాలన్నీ ఆరోగ్యంగా ఉండాలి!.... గ్రామ అభివృద్ధికి అందరం సహకరించాలి!

చండూరు మండల్ డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

ఈనెల డిసెంబర్ 11న జరిగిన గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు మెంబర్లు అంగరంగ వైభవంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రభుత్వ ప్రత్యేక అధికారుల ద్వారా సోమవారం ప్రమాణ స్వీకరణ చేశారు. చండూరు మండల్ 19 గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకరణ మహోత్సవం అధికారులు సమక్షంలో చేయించారు . గ్రామ సర్పంచి ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అనంతరం సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో ఈరోజు నుంచి గ్రామం అంతా ఆరోగ్యమయం అని అన్నారు. గ్రామ అభివృద్ధికి విద్య వైద్య ఆరోగ్య త్రాగునీటి సరఫరా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరేలా సహకరించాలని అన్నారు. గ్రామమంతా సోదర సౌభ్రాంతులతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు.



## కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట ఆర్ సి, తెలంగాణ పత్రిక,డిసెంబర్ 22

అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులు సోమవారం రోజున ఘనంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తనవంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు.



## కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత సమావేశం

-హాజరుకానున్న ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథ్

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 23, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కొత్తగూడెంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, ముఖ్య అతిథిగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఏఐసీసీ సెక్రటరీ శ్రీ విశ్వనాథ్ హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం క్లబ్ వేదికగా జరగనున్న ఈ విస్తృత సమావేశంలో పినపాక, అశ్వరావుపేట, భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు, రాష్ట్ర మరియు జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ కమిటీ సభ్యులు, మండలబ్లాక్‌బూత్ స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అలాగే ఇటీవల ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యలపై ఉద్యమ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.





ఈ సమావేశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం అన్ని స్థాయి నాయకులు, కార్యకర్తలు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

## కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు

-ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు
-పభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేస్తామన్న నూతన పాలకమండలి
-గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 22:(తెలంగాణ పత్రిక)

గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. ఇన్నాళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయితీలకు ఇక విముక్తి కలిగింది. ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారులు, యొక్క ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసారు. ముందుగా నాయకులు, గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసి బాధితులు చేపట్టారు. అనంతరం శాలువాలతో సత్కరించుకున్నారు. సుమారు రెండు సంవత్సరాల తర్వాత పల్లెలకు ప్రత్యేక అధికారుల పాలనతో విముక్తి లభించింది. గత సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీంతో ఎన్నికలు జరిగే వరకు పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టింది. జిల్లాలో మూడు విడతలుగా జరిగిన పంచాయితీ ఎన్నికలు ముగియడంతో కొత్త పాలనకు పంచాయితీలు ముస్తాబయ్యాయి. కొత్త పంచాయితీలు



కొలువుదీరిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో మొదటి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దుతాం

-పల్లెల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ మార్క్ కనపడాలి
-అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం
-ఆదర్శవంతమైన పాలన కొనసాగించలి
-హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మండలం తనుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ జెక్కే కిరణ్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేసి గ్రామపంచాయితీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామపంచాయితీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గ్రామాల్లో నెలకున్న సమస్యలకు,వాటి పరిష్కారానికి వారధిగా గ్రామ



సర్పంచుల పాలన కొనసాగించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాల్లో నూతనంగా కొలువుదిరిన గ్రామ పంచాయతీల పాలకవర్గ నూతన ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి



చేయాలని,సమస్యలపై ఈ ప్రాంత బిడ్డగా తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి జరిగిందనీ గ్రామాల్లో కూడా అదే రకమైన పాలన కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పాలక వర్గాన్ని సన్మానించిన జక్కే వీరస్వామిగౌడ్

హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పాలక వర్గాన్ని బీసీ జెఏసి రాష్ట్ర కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక జక్కే వీరస్వామిగౌడ్ ఘనంగా సన్మానించారు. తన స్వగ్రామంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన జక్కే కిరణ్ గౌడ్ ఉప సర్పంచ్ అంబాల సరిత రజినీకాంత్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భముగా వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గెలుపు ఓటములు తగు సహజమని గ్రామ ప్రజల తీర్పును అందరు గౌరవించాలని అలాగే గ్రామ అభివృద్ధి విషయంలో బేషాజాలకు పోకుండా పార్టీలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నూతన పాలక వర్గానికి సూచించారు. ఈ రోజుల్లో రాజకీయాలు కలుషితం ఐపోయాయని యువత ఇది గమనించాలని ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వ్యక్తి గత స్వేచ్ఛ అని మంచి నాయకులను ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని నోటుకు ఓటు అమ్ముకోకుండా ప్రజలు ఆలోచించి ఓటు వేసిన రోజు మంచి నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతారని వీరస్వామిగౌడ్ అన్నారు.

## సంగారెడ్డి జిల్లా కంది మండలం గిద్దలూరు గ్రామ సర్పంచ్ గా పంబల్ల జ్యోతి దుర్గాప్రసాద్ ప్రమాణ స్వీకారం

సంగారెడ్డి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



కంది మండలం తిరుతనూరు గ్రామ సర్పంచ్ గా శ్రీమతి తంబళ్ల జ్యోతి దుర్గ ప్రసాద్ లను ప్రమాణ స్వీకారం చేపించినారు అలాగే వారికి సన్మానం చేసినారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి ఎన్నుకున్నందుకు ఆమె అభినందనలు తెలిపారు. గ్రామానికి ఎటువంటి అని లేకుండా మంచినీరు, మురికి కాలువలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, సొంత ఇల్లు లేని వారికి ఇల్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు, గ్రామాల్లో ఈ అవసరం ఉన్న నేనున్నానని ముందుకు వచ్చినటువంటి జ్యోతి కి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని పనులు చేయించేందుకు ముందుకు వచ్చినందుకు పూరందరు నన్ను గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

-ప్రజలకు అందుబాటులో ఉంటాను గ్రామ అభివృద్ధిని అన్ని విధాలుగా కృషి చేస్తాను గ్రామ సర్పంచ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 22



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెలువర్తి గ్రామంలో గ్రామ సర్పంచిగా చెముడాల అనిత నర్సింగ్ అధికారుల సమక్షంలో వార్డు మెంబర్లు కలసి ప్రమాణస్వీకారం చేసినారు. మీడియాతో గ్రామ సర్పంచ్ వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని మాట్లాడినారు. గ్రామ అభివృద్ధి ప్రదాత రమణారెడ్డి సారుని ప్రత్యేకంగా నూతన పాలకవర్గం ఆహ్వానించి గజమాలతో శాలువాతో సన్మానం చేసినారు. నూతన పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మరియు గ్రామ పెద్దలు కలిసి గ్రామ సర్పంచిని వార్డ్ నెంబర్లను శాలువాతో సన్మానం చేసినారు.

## అయోధ్యపురం గ్రామ ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బూరుగు సాయి కుమార్ గౌడ్




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 22. (తెలంగాణ పత్రిక

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం లో, మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క వార్డు కూడా కైవసం చేసుకోలేదని, బిజెపి పార్టీకి ఈ గ్రామంలో అసలు ఉనికి లేదని, తూలనాడిన తలలు పండిన రాజకీయ నాయకుల అంచనాలను సైతం తారుమారు చేస్తూ.. ఏకంగా 5 వార్డులను కైవసం చేసుకొని, గ్రామ సర్పంచి సానాన్ని కూడా కైవసం చేసుకుంటుందనే భయాన్ని అధికార పార్టీ, టిఆర్ఎస్ పార్టీల నాయకుల గుండెల్లో వణుకు పుట్టించి, కాస్తంతలో సర్పంచ్ స్థానాన్ని చేజార్చుకున్న బిజెపి పార్టీ. ఏకంగా గ్రామ ఉప సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకుని నేడు ప్రభుత్వ అధికార యంత్రాంగం చేతుల మీదుగా, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బూరుగు సాయికుమార్ గౌడ్. బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి బూరుగు సాయి కుమార్ గౌడ్ ఊహించని రీతిలో అఖండ విజయం సాధించి, తలలు పండిన రాజకీయ నాయకుల ఆలోచనలను తలకిందులను చేస్తూ. అయోధ్యాపురం గ్రామ సర్పంచ్ గా సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు. అయోధ్యాపురం గ్రామ ప్రజలు గెలిపించినందుకు ప్రతిఫలంగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుండి ప్రత్యేకమైన నిధులను గ్రామాభివృద్ధికి తీసుకుని వచ్చి, శక్తి వంచన లేకుండా సాయశక్తుల ప్రయత్నాలు కొనసాగించాలని, గ్రామ సేవయే పరమావధిగా కృషి చేయాలని, రాజకీయ నాయకులు సైతం ఇలాంటి ప్రజా సేవ చేసే వ్యక్తినే ఎన్నుకోవాలనే ఆలోచనను రేకెత్తించే విధంగా, గ్రామాభివృద్ధిలో దూసుకుపోవాలని అయోధ్యాపురం గ్రామ ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా శుభాభినందనలు తెలుపుకుంటూ, కోరుకుంటున్నారు.

## కంచనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

- గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి.




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 22.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఘనంగా అధికారుల సమక్షంలో గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర సర్పంచిగా రేసు బుచ్చిరెడ్డి మరియు వార్డు నెంబర్లు కలిసి ప్రమాణస్వీకారం చేసినారు. మీడియాతో గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డి వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాట్లాడినారు. జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి గ్రామ పెద్దలు కలసి గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డిని గజమాలతో సన్మానించి నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

జాతీయ వంధ్యత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీం బి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ కంటి చూపు సమస్య రాకుండా ఉండాలంటే ఆకుకూరలు,గుడ్లు,చిలగడ దుంపలు,క్యారెట్లు,విటమిన్ సి నిమ్మ,బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు మనం తినే ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని తద్వారా కంటిచూపు మెరుగుపడుతుందని ఎవరికైనా కంటిచూపు సమస్య వస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేసుకోని కంటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు,ఈ శిబిరంలో దృష్టిలోపం గల 20 మంది విద్యార్థులకు కంటి అద్దాల కొరకు ఆర్డరు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ మొగిలి, ఆప్తమాలిక్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ,ప్రిన్సిపాల్ సుప్రియ, ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఏఎన్ఎంలు ప్రమీల,ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి.

## పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ



కోదాడ: డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక)

కోదాడమండల పరిధిలోని అల్వాల్పురం గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని నూతన గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ పిలుపునిచ్చారు సోమవారం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అధికారులు పాల్గొని పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి పాలకవర్గంతో కలిసి ప్రజలతో చర్చించి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు తెలిపారు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ గెలుపుగా భావించి నన్ను గెలిపించారని వారికి రుణపడి ఉంటాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్వాల్ పురం గ్రామ ఉపసర్పంచ్ మద్దెల చిన్న మరియమ్మ వార్డు సభ్యులు ములగిరి శేఖర్, నోసిన వీరస్వామి ,గోసు వసంత ,గోసు వాణి ,కంబాల స్రవంతి ,శనగల వసంత, ఊదర గోవర్ధన్, సిపిఐ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి గ్రామపంచాయతీ సర్పంచిగా కర్నాటి రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కొక్కిరేణి గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా కర్నాటి రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతుకూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అవిరి నేని బాబు, గిరి కృష్ణారావు బాబు, అప్పారావు, రమేష్ తదితరులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# పలు గ్రామాలలో కొలువుదీరిన సర్పంచులు ఘనంగా ప్రమాణ స్వీకారం







**-సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను మండల అధికారులు**

మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 22:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం పోరెడ్డిగూడెం లలిత సైదిరెడ్డి, పాములపాడు కుసుకుంట్ల అంజయ్య, చిరుమర్తి పూరెల్ల నాగమణి వెంకటాచారి, ఆగామోత్కూర్ అండెం రేణుక యాదయ్య, సీతయ్య తండా రాయారపు ఉమారాణి వెంకన్న, గండ్రవానిగూడెం బొబ్బిలి కావ్య, సర్పంచులు గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పాటుపడతామని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యంగా గ్రామాలల్లో మురికి కాలువలు, పారిశుధ్య వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది, వీధి దీపాలు లేక గ్రామ కార్యదర్శి పాలనలో నిధులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారు, ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ) సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,( రెవెన్యూ ) డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల



వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (29) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే



సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 06, ఇతర శాఖలకు 23,మొత్తం 29 దరఖస్తులు అందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పువ్వడ నగర్‌లో గ్రామాభివృద్ధి కార్యక్రమం సర్పంచ్ షేక్ సిద్ధిక్ ఆధ్వర్యంలో విజయవంతం



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పువ్వడ నగర్ సర్పంచ్ షేక్ సిద్ధిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టెలికాం డైరెక్టర్ ఇమాం భాయ్, మరో టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ, ఒట్టికొమ్ము శ్రీనివాసరెడ్డి, మందవరపు నాగేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సేవాభావంతో పనిచేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, పరస్పర సహకారాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.

## సర్పంచ్ గా పద్మ జగన్ ప్రమాణ స్వీకరణ



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 22 :(తెలంగాణ పత్రిక)

కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా కుమ్మరి పద్మ జగన్ సోమవారం ప్రమాణ స్వీకరణ చేశారు. 10 మంది వార్డు సభ్యులు,ఉపసర్పంచ్ గా వంకిడి రాము ప్రమాణ స్వీకరణ చేశారు. గ్రామ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్బంగా సర్పంచ్ పద్మ జగన్ మాట్లాడుతూ .. కొత్తపల్లి గ్రామభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అధికారిణి భూజాత తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# ఘనంగా గ్రామ సర్పంచ్ గా పదవీ ప్రమాణ స్వీకారం

లక్ష్మణ చందా మండల్ డిసెంబర్22, (తెలంగాణ పత్రిక)

లక్ష్మణ చందా మండల్, నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో నూతనంగా సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన రేణి మల్లేష్ ఉప సర్పంచ్ గా రోజా తన పాలకవర్గంతో గ్రామపంచాయతీ ఆవరణంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి ఈ ఎన్నికల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులతో నూతనంగా ఎన్నికైన వారందరూ సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి తమ విధులను స్వీకరించినారు అనంతరం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లని సన్మానించారు మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లడం జరిగింది. గ్రామాలలో ఇప్పటివరకు గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల పరిపాలనలో ఉన్నాయి, పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గం కొలువుదీరడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కాలం ముగిసినది. ఇప్పటినుండి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐదు సంవత్సరాలు కాలం పాటు పదవిలో కొనసాగుతారు. సుదీర్ఘకాలం తర్వాత పంచాయతీ సర్పంచులు అధికారాన్ని చేపట్టనున్నారు. గ్రామపంచాయతీలో రెండు సంవత్సర కాలం పాటు నిధులు లేక ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేణు మల్లేష్ ఈరోజు ఏర్పాటు చేసినటువంటి ప్రోగ్రాంలో మాట్లాడుతూ ఈ గ్రామంలో నేను ఎలాంటి పదవిలో లేకున్నా నేను మన గ్రామంలో డ్రైనేజీలు అదేవిధంగా సిసి రోడ్లు పని చేయించడం జరిగింది నాకు గవర్నమెంట్ నుండి సగం బిల్లులు వచ్చి రాకున్నా నేను మన గ్రామంలో పని చేశాను ఇప్పుడు మీరందరూ ఆశీర్వదించి మన గ్రామంలో సర్పంచిగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా మీరు నా మీద పెట్టుకుని నమ్మకాన్ని నిలబెడతానని మీ అందరి ముంగట తెలపడం జరుగుతుంది ఈ గ్రామంలో



ఉన్న సమస్యలను విడుదలవారీగా నేను చేస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విడిసి పెద్దలు మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి గంగారెడ్డి సుధాకర్ రెడ్డి రత్నాకర్ లక్ష్మణ్ గంగాధర్ సురేష్ శంకర్ రాజేశ్వర్ మహేష్ జి సాగర్ భూమన్న గ్రామ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# కోటగిరి సర్పంచ్ పదవి బాధ్యతలు స్వీకరించిన బర్ల మధుకర్

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 22.

కోటగిరి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బర్ల మధుకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ సాధించిన గ్రామపంచాయతీ కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ అని అన్నారు. నేటి నుండి ఐదు సంవత్సరాలు సర్పంచ్, పాలకవర్గం పదవి బాధ్యతలో ఉంటారు అని తెలిపారు.నేటి విజయం ఆడబిడ్డల ఆశీర్వాదం యువకుల సహకారంతో భారీ మెజార్టీతో గెలవడం



జరిగిందన్నారు.వార్ వన్ సైడ్ అయిందని ఆయన ముందుగానే తెలుసుకోవడం జరిగిందన్నారు. అనుకున్న దాని కన్నా అత్యధిక మెజార్టీ సాధించడం జరిగిందన్నారు. మెజార్టీ కి అనుగుణంగా బాధ్యతలు పెరిగాయని వాటికి దృష్టిలో పెట్టుకుని పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాజీ సర్పంచులు



ఎజాజ్ ఖాన్ బర్ల గంగారం మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ పుల్లెల మోహన్ రావు సిపిఐ నాయకులు సుధాకర్ ఓమయ్య విట్టల్ గౌడ్ మైనార్టీ నాయకులు జుబేర్ జమీర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అధికారులు బోధన్ డి ఎల్ పి ఓ ఎంపీడీవో విష్ణు తహసిల్దార్ గంగాధర్ వివిధ శాఖల అధికారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి మండప నిర్మాణానికి శుభారంభం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి మండప నిర్మాణ పనులు శుభారంభంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించి మండప నిర్మాణ పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చంద్రశేఖర్, లక్ష్మీకాంతరావు తదితరులు హాజరై, మండప నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సత్యనారాయణ స్వామి మండప నిర్మాణం పూర్తయ్యిన అనంతరం భక్తులకు పూజలు, వ్రతాలు నిర్వహించేందుకు మరింత సౌకర్యం కలగనుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ మండపం భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.



# కొండాపురం గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తాం

-సర్పంచ్ సామంతుల గంగవ్వ అను నేను



కొడిమ్యాల, డిసెంబర్ 22.తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచునైన “సామంతుల గంగవ్వ“ అను నేను అంటూ సోమవారం కొండాపూర్ పల్లె గ్రామ పంచాయతీ పాలక వర్గం కొలువుదీరింది. దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లు చేశారు.సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ఉదయం 12 గంటలకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. తొలిరోజు గ్రామాభివృద్ధిపై చర్చ కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండు రాజు,వార్డు మెంబర్లు దండవేణి తిరుపతి,కోలాపురం సంజీవ్,గుండు అఖిల్,దండవేణి దేవేంద్ర,పల్లె రాజు,కోమిరే పావని, మిద్దె నర్సయ్య, కారోబార్ సంతోష్,కుల సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు

# బీరంగూడ కమ్యూనిటీ హాల్ ప్రహరీకి అనుమతి ఇవ్వాలి

-బీరంగూడ గ్రామస్తుల వినతిపత్రం



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడలోని గుట్ట కమాన్ ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బీరంగూడ గ్రామ ప్రజలు అమీనాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కమ్యూనిటీ హాల్ చుట్టూ ఖాళీ స్థలం ఉండటంతో అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రహరీ నిర్మాణం చేపడితే పరిశుభ్రత పెరగడంతో పాటు, కమ్యూనిటీ హాల్‌ను గ్రామ అవసరాల కోసం సురక్షితంగా, సద్వినియోగం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అందుకే కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించుకునే విధంగా సహకరించి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని తహసీల్దార్‌ను గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అదెల్లి రవీందర్, గుట్టమీది చిన్న వీరేష్, పెద్ద వీరేష్, ఎడ్ల రాజమల్లేష్, నక్కల కిష్టయ్య, దండు జ్ఞానేశ్వర్, ఎడ్ల అశోక్, సారా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కీరూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారోత్సవం

సంగారెడ్డి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

.చిరు గ్రామంలో పెద్ద పట్ల సాయి కార్తీక్ గౌడ్ నేను సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది అదేవిధంగా నాతో పాటు పదిమంది వార్డు సభ్యులు కూడా ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. నా తరపున ఉరికిచ్చిన వాగ్దానాలను నా వంతు కృషి నేను చేస్తానని సభాముఖంగా గ్రామపంచాయతీలో చెప్పడం జరుగుతుంది కాబట్టి. ఇట్టి పనులను ప్రజలకు అందే విధంగా సహకరించి పనిచేస్తానని తెలియజేశారు. సిసి రోడ్లు, మురికి కాలువలు, వేరే ఊర్లకు రోడ్లను మరమ్మతులు చేయడం, ఇల్లు లేని వారికి ఇండ్లు కట్టించడం, సొంత ఇంటి కలలు నెరవేర్చడంలో ఇందిరమ్మ పథకం ద్వారా



ఆదుకునేందుకు ముందుకు వచ్చామని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు గ్రామ పెద్దల అధ్యక్షతన వహించినటువంటి ఈ సన్మాన సభకు వచ్చిన అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆయన తెలియజేశారు. కీరూర్



గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఏ పని ఉన్న నేనున్నానని ముందుకు వస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇట్లాంటి నవ యువకులు సర్పంచ్లు అయ్యి ముందుకు వచ్చి గ్రామాన్ని ముందుకు తీసుకువచ్చే విధంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# కట్కూరి కోటేశ్వర్ గౌడ్ అనే నేను.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక.

కట్కూరి కోటేశ్వర్ గౌడ్ అనే నేను పాలమాకుల సర్పంచ్ గా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిచి పాలమకుల గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. పాలమాకుల గ్రామ అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలాన్ని గ్రామ పంచాయతీలో ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పాలమాకుల గ్రామపంచాయతీ సర్పంచ్ గా కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ను గెలిపించు కున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికై తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చార్టెడ్ అకౌంట్ బెల్లి అశోక్ యాదవ్



యాచారం డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక ):-

యాచారం మండలం,మాల్ గ్రామపంచాయతీలో చార్టెడ్ అకౌంట్ బెల్లి అశోక్ యాదవ్ సర్పంచ్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీలత,సెక్రటరీ రాజు ప్రమాణ బాధ్యతలు నిర్వహించారు.సర్పంచిగా బెల్లి అశోక్ యాదవ్,ఉప సర్పంచ్ గా కొండాపురం మల్లమ్మ,కానమోని రమేష్,మహమ్మద్ యాసిన్,కడమంచి రాజు,పొలమోని రామలింగం,గుడుగుంట్ల కలమ్మ,పోతబోయిన కొండల్,బట్టు ప్రియాంక,జింకల శ్రావ్య,నల్లవెల్లి చింటూ,గుడుగుంట్ల రామకృష్ణ,మించ స్వాతి ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ముత్తంగి గ్రామంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో నేషనల్ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి గర్వకారణమైన మహానుభావుడు శ్రీనివాస్ రామానుజ గారి జన్మదినాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న నేషనల్ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాజేష్ మాట్లాడుతూ, గణితం జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ గణితాన్ని ఆసక్తితో నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో గణితంపై అభిరుచి పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. అలాగే విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంచే ఉద్దేశంతో చిన్న చిన్న బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం : తుంబూరు దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలేరు : గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంతో పాటు కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్లచెరువు, ధర్మ తండా, గొరీలపాడు తండా, గంగబండ తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

## వెల్దుర్తి మండల కేంద్రానికి ఉప సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి తోడ్పడతారు




వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,22 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ లందరూ ఉపసర్పంచిగా కమ్మరి శ్రావణ్ కుమార్ అనే నేను గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా ప్రమాణం చేసిన కమ్మరి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. మండల కేంద్రంలోని ఐదో వార్డు నుంచి ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు కాక గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు అనంతరం గ్రామ పెద్దలు ప్రజలు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సాకారం శ్రీనివాస్ ఆరేళ్ల కుమార్ పానుగంటి మమత నర్సింలు వసంత హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.ద

## ఎర్రవరం గ్రామ సర్పంచి గా ప్రమాణ స్వీకారం రావుల భవాని వెంకటేశ్వర్లు

-గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా
-గ్రామ అభివృద్ధి కోసం ఐక్యమత్యంగా పని చేద్దాం.
-గ్రామ సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు



కోదాడ : డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక)

గ్రామ సర్పంచిగా సోమవారం ఎర్రవరం కాంగ్రెస్ పార్టీ రావుల భవాని వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ నందు ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పాటు వార్డ్ మెంబర్స్ లు ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచి మరియు వార్డ్ మెంబర్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ గా నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ బాధ్యతలు స్వీకరణ

-ఉప సర్పంచ్ గా వల్లెపు నరేష్ ప్రమాణస్వీకారం



మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 22:(తెలంగాణ పత్రిక):-

స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన నన్నేబోయిన పార్వతమ్మ రమేష్, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, వార్డు మెంబర్లను సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, ప్రత్యేక అధికారి సాయిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ నన్నబోయిన పార్వతమ్మ రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే నా లక్ష్యంగా పనిచేస్తానని, నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సర్పంచ్ తో కలిసి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు: చట్టం, పరిపక్వత మరియు సామాజిక బాధ్యత

-డా. జితేందర్ రావు తనుగుల
-సీనియర్ జర్నలిస్ట్ & తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 22:(తెలంగాణ పత్రిక)



వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదు; ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యతలతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులువివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవసరమని సూచిస్తున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ 2(ఖ) కింద 21 సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2(ఎ) కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను "బాలుడు / బాలిక"గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడినప్పటికీ, పురుషులుమహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజికంగా మరియు చట్టపరంగా అసమానతలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకంగా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. 18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యతలపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి. దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది. ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధారణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది. పురుషులుమహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందరపాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య కాదు; దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ. వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.

## మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ తీరు

-ఉపాధి హామీ పథకం పేరు జి రాంజీ అని మార్చడం దుర్మార్గం.
-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక.




మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జి రాంజీ ఉపాధి పథకం అని పేరు మార్చడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తీవ్రంగా మండిపడ్డారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరు మార్చి జి రామ్ జి అని మార్చడం వ్యతిరేకిస్తూ ఈరోజు సిపిఐ రంగారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడాలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జిరామ్జీ అని పేరు మార్చి మత రాజకీయాలు చేస్తున్నదని దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగి దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా కేంద్రం కుట్రలు చేస్తున్నదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మీకు రాముడు అంటే ఇష్టం ఉంటే మీ వ్యక్తిగత మీ పిల్లల కు లేదా బండ్లకు లేదా మీ ఇండ్లకు పేరు పెట్టుకోవచ్చు కానీ గత ప్రభుత్వాలు పెట్టిన మహాత్మా గాంధీ పేరు మార్చడం వెనకాల అంతర్యం ఏమిటని ఆయన నిలదీశారు . నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ లౌకిక ఫెడరలిజ విలువలను తుంగలో తొక్కి మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా చట్టసభలలో కూడా ఇలాంటి పేర్లు వాడడం బాధాకరమని ఆయన విమర్శించారు . మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు యధావిధిగా కొనసాగించాలని ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వాలు నిర్ణయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు . నిరసన ధర్నాలో సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగరావు పానుగంటి పర్వతాలు కే రామస్వామి టీ రామకృష్ణ సీనియర్ నాయకులు ఆర్ గోపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రభు లింగం పలనాటి యాదయ్య బాతరాజు నరసింహ కె నరసింహారెడ్డి మండల కార్యదర్శిలు కే చందు యాదవ్ ఎం సత్తిరెడ్డి ఎండి షకిల్ కే శ్రీనివాస్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్. జిల్లా సమితి సభ్యులు సక్రు నాయక్ జిల్లెల కృష్ణ కమలమ్మ మహామూద్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గార క్రాంతి కుమార్.నాయకులు వెంకటరమణారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నపు ప్రభు తదితరులు పాల్గొన్నారు

## నాగరాల కొత్త సర్పంచ్ మహాదేవ్ ప్రమాణ స్వీకారం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ డిసెంబర్ 22





మండల పరిధిలోని నగరాల గ్రామంలో ఈరోజు కొత్తగా గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, మరియు వార్డ్ మెంబర్స్ అందరూ ఎంపీడీవో రవి నారాయణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆర్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, గ్రామానికి 10 సంవత్సరాల పాటు పట్టిన శని ఈరోజుతో ముగిస్తుంది, ఈరోజు నుంచి గ్రామంలో ఉన్నటువంటి పేదలు నిరుపేదలు కులమతాలకు తావు లేకుండా అందరిని కలుపుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని తెలిపారు. తర్వాత ఉప సర్పంచ్ సి కురుమయ్య మాట్లాడుతూ ప్రజల యొక్క ఆలోచనను వమ్ము చేయకుండా గ్రామాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ సంవత్సరం నుండి నేను 5వ తరగతి ఎంట్రన్స్ గురుకుల కు కోచింగ్ ఉచితంగా ఇవ్వదలుచుకున్నాను అన్నారు. తదుపరి సర్పంచ్ మహదేవ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ఓటర్ మహాశయులకు అందరికీ నా యొక్క నమస్కారాలు మీరందరూ కలిసి నాకిచ్చినటువంటి ఈ సర్పంచ్ హోదాను మీ నమ్మకంను వమ్ము చేయకుండా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారం కొరకు పార్టీల కతీతంగా నేను పనిచేయదలుచుకున్నాను అని అన్నారు. గ్రామాభివృద్ధి నా ఏకైక లక్ష్యం మన గ్రామంలో అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. విశాలమైన రోడ్లు ఉన్న నగరాల గ్రామం హైదరాబాదులో కూడా ఇంత పెద్ద రోడ్లు లేవు అది మన గ్రామంలో ఉన్నాయి సంతోషించాలి. కానీ రోడ్లపై ఇసుక బొడ్డేలు, కట్టెలు, రాళ్లు లాంటి వాటితో రోడ్డును చాలా ఇబ్బందిగా ఉంచారు. మనమందరం స్వచ్ఛందంగా ఎవరి ఇంటి ముందర ఉన్నటువంటి వారి యొక్క వస్తువులు రోడ్డుకు ఇబ్బంది కలగకుండా మన ఇంటి ఆవరణలో వాకిట్లో వేసుకొని వచ్చి పోయే బండ్ల కు ఇబ్బంది కలవకుండా చూడాలని మీ అందరిని కోరుచున్నాను. అలాగే గ్రామంలో స్మశాన వాటికల సమస్యలు కూడా ఉన్నాయి వాటి గురించి కూడా ఎమ్మెల్యే గారితో మాట్లాడి ఏర్పాటు చేయించుకుందాం అన్నారు. ఎన్నో సమస్యల పరిష్కారం మనమందరం కలిసికట్టుగా చేసుకుందాం మీ అందరి సహకారంతో సాధించాలని ప్రతిన భూమి అడుగు ముందుకు వేశాను. మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్న అన్నారు. పెన్షన్లు కూడా ఎమ్మెల్యేతో మాట్లాడి అర్హులైన అందరికీ కూడా ఇప్పిస్తాను నాకు ఓట్లు వేసిన మరియు వెయ్యని ప్రజలకు అందరికీ సమానమైనటువంటి న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమారి ఆంజనేయులు మరియు మాజీ సర్పంచ్ వెంకటేష్ యువ నాయకులు గోపి భాను గ్రామ పెద్దలు బాలస్వామి సత్యం రెడ్డి కట్టెల నారాయణ బీసం నాగిరెడ్డి బీసం రవీందర్ రెడ్డి అస్కనీ కృష్ణయ్య బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు ధర్మేందర్ సాగర్, రమేష్ సాగర్, మహిళా మణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మూడు సెంటర్ల గ్రామ ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాముకాటుతో అన్నదాత మృతి

నల్లబెల్లి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక



పాముకాటుతో అన్నదాత మృతి చెందిన సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం. లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదండ్ల చిన్న కొమురయ్య (50) శుక్రవారం తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో మక్కజొన్న సాగు చేస్తున్న సందర్భంలో ఎడ్లకు మేతేస్తున్న క్రమంలో విష సర్పం చేతికి కాటు వేయడంతో లబోదిబోమంటూ పరుగులు తీశాడు ఇది గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య అరుణ కుమారులు మునేందర్ రాజేందర్ ఉన్నారు. చిన్న కొమురయ్య మృతి చెందడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్ కు ఘనంగా సన్మానం

భిక్కనూరు డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు మండల కేంద్రంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి లను మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్సై ఆంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యనిర్వాధికారి మహేష్ కుమార్ గౌడ్, మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి ,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.